మా కలం.. మీ గళం..
# మన గళం
దిన పత్రిక
RNI : APTEL/ 2017/74310
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ | పబ్లిషర్ : నగరూరు రాఘవేంద్ర | సంపుటి : 08 | సంచిక : 155 | గురువారం | 27 - 11 - 2025 | పేజీలు: 8 | వెల: 4

## కార్మిక, రైతాంగ వ్యతిరేక చట్టాలను ఉపసంహరించుకోవాలి




3లో..



## ఢిల్లీలో తీవ్రమవుతున్న వాయు కాలుష్యం

### ఆందోళన వ్యక్తం చేసిన సీజేఐ సూర్యకాంత్

మన గళం, న్యూఢిల్లీ : ఢిల్లీలో వాయు కాలుష్యం రోజురోజుకు ప్రమాదకరస్థాయికి చేరుకుంటుండటంపై భారత ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఒక గంట పాటు బయట నడవడానికి వెళ్లినప్పుడు శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు ఎదురయ్యాయని ఆయన వెల్లడించారు. రాజధానిలో గాలి నాణ్యత తీవ్రంగా పడిపోవడం వల్ల ప్రజారోగ్యంపై తీవ్రమైన ప్రభావం పడుతోందని 2 లో..



## ఏపీ అసెంబ్లీలో అదరగొట్టిన విద్యార్థులు



- నిజమైన సభలా సాగిన మాక్ అసెంబ్లీ
- 175 నియోజకవర్గాల నుంచి వచ్చిన విద్యార్థుల అసెంబ్లీ అనుభవం
- స్పీకర్ ఎన్నిక నుంచి బిల్లుల ఆమోదం వరకు పూర్తి ప్రక్రియ
- విద్యాశాఖ మంత్రి లోకేశ్ వినూత్న ఆలోచనకు విశిష్ట ఫలితం

మన గళం, అమరావతి : రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా అమరావతి శాసనసభ ప్రాంగణంలో నిర్వహించిన 'ఆంధ్రప్రదేశ్ పాఠశాల శాసనసభ' మాక్ అసెంబ్లీ నిజమైన సభని తలపించేలా అదరగొట్టింది. రాష్ట్రంలోని 175 నియోజకవర్గాలను ప్రతినిధ్యం వహించే 175 మంది విద్యార్థులు సభా కార్యకలాపాల్లో పాల్గొని తమ వాగ్ధాటితో, అవగాహనతో అందరినీ ఆకట్టుకున్నారు. అసెంబ్లీ స్పీకర్ ఎన్నిక, ప్రశ్నోత్తరాలు, జీరో అవర్, బిల్లుల ప్రవేశపెట్టడం, చర్చలు వంటి అన్ని దశలను విద్యార్థులే శక్తివంతంగా నిర్వహించారు. స్పీకర్‌గా స్వాతి ఏకగ్రీవంగా ఎన్నిక కాగా, ముఖ్యమంత్రిగా ఎం. లీలా గౌతమ్, ప్రతిపక్ష నేతగా సౌమ్య, విద్యాశాఖ మంత్రిగా చిన్మయి బాధ్యతలు చేపట్టారు. ప్రశ్నోత్తరాల సమయంలో విద్యార్థుల్లో మొబైల్ వ్యసనం, విద్య, వ్యవసాయం, హోం శాఖలపై విద్యార్థి-మంత్రులు సమాధానాలు ఇవ్వడం ఆసక్తికరం. మొబైల్ వ్యసనంపై ప్రభుత్వం సమాధానమిచ్చిన విధానం పై ప్రతిపక్షం విమర్శలు చేయడంతో, సభలో కాసేపు



## నవజాత శిశువుకు జైలులో ప్రత్యేక వసతులు



### ప్రియుడి ద్వారానే బిడ్డ పుట్టిందని అత్తింటివారి అనుమానం
### నవజాత శిశువుకు జైలులో ప్రత్యేక వసతులు
### డీఎన్ఏ పరీక్షకు అత్తింటి కుటుంబం డిమాండ్

మన గళం డెస్క్ : సంచలనం రేపిన మీరట్ 'బ్లూ డ్రమ్' హత్య కేసులో నిందితురాలైన ముస్కాన్ రస్తోగి జైలులోనే ఆడ పిల్లకు జన్మనిచ్చింది. నవంబర్ 24న ప్రభుత్వ ఆసుపత్రిలో భద్రత మధ్య ప్రసవం జరిగిన ఆమె, పుట్టిన బిడ్డకు 'రాధ' అని పేరు పెట్టింది. అయితే ఆమె ఈ బిడ్డను ప్రియుడు సాహిల్ శుక్లాతో ఉన్న సంబంధం వల్లే కలిగి 2 లో..

## ప్రకృతి వ్యవసాయంతో ఎక్కువ లాభాలు

- రెండు, మూడు రకాల పంటలను సాగు చేయాలి
- రైతన్నా మీకోసం కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ సిరి



మనగళం, ఓర్వకల్లు : ప్రకృతి వ్యవసాయంతో తక్కువ ఖర్చు, ఎక్కువ లాభా లు ఉంటాయని రైతులు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి పేర్కొన్నారు. బుధవారం ఓర్వకల్లు మండలం ఉయ్యాలవాడ గ్రామంలో ఏర్పాటు చేసిన రైతన్నా మీకోసం కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్ళి, పంచ సూత్రాలపై రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం సమావేశంలో పాల్గొని రైతులను ఉద్దేశించి మాట్లాడారు. ముఖ్యమంత్రి సందేశాన్ని అందించి ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతన్నా మీకోసం కార్యక్రమం ముఖ్య ఉద్దేశం రైతుల సమస్యలను తెలుసుకొని, వారికి ప్రభుత్వం తరుపున తగిన సహకారం అందించడం అని తెలిపారు. నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రి టెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వ మద్దతు గురించి ఈ కార్యక్రమంలో వివరించడం జరుగుతోందన్నారు. డ్రిప్ ఇరిగేషన్ చేయడం ద్వారా ఉన్న నీటిని వృథా కాకుండా పొదుపుతో నీటిని వాడుకోవచ్చని, డ్రిప్ ఇరిగేషన్ కు ప్రభుత్వం ఎస్సీ 2 లో..


## క్రీడల అభివృద్ధికి సహకారం అందించండి

- కేంద్ర మంత్రి మన్సుఖ్ మాండవీయను కోరిన మంత్రి టీజీ భరత్



మనగళం, కర్నూలు సిటీ : క్రీడల్లో కర్నూలు జిల్లాకు ప్రాధాన్యత ఇవ్వాలని కేంద్ర క్రీడా శాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయను కోరినట్లు రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ తెలిపారు. ఢిల్లీలో కేంద్ర మంత్రిని కలిసి కర్నూలు జిల్లాకు సంబంధించి క్రీడల అభివృద్ధి కోసం తీసుకోవాల్సిన చర్యలపై ఆయన చర్చించారు. కర్నూలు క్రీడా నైపుణ్య సమూహంగా మారడానికి బలమైన సామర్థ్యాన్ని కలిగి ఉందని వివరించారు. ఖేలో ఇండియా కింద కర్నూలు జిల్లాలో స్పోర్ట్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కోసం రూ. 45.16 కోట్ల విలువైన 2 లో..

## పార్లమెంట్ సెంట్రల్ లైబ్రరీలో భద్రపరిచిన రాజ్యాంగ అసలు ప్రతులు




### చేతితో రాసిన అపూర్వ పత్రాలకు అత్యంత రక్షణ
### హీలియం ఛాంబర్‌లో శాశ్వత సంరక్షణ చర్యలు

మన గళం, న్యూఢిల్లీ : దేశ ప్రజాస్వామ్య పునాది అయిన భారత రాజ్యాంగాన్ని ఆమోదించిన రోజైన నవంబర్ 26ను ప్రతి సంవత్సరం రాజ్యాంగ దినోత్సవంగా జరుపుకుంటాం. దేశ ఆశలు, ఆశయాలకు ప్రతీకగా నిలిచే ఈ ప్రామాణిక గ్రంథానికి సంబంధించిన అసలు ప్రతులు ఇప్పటికీ పార్లమెంట్ సెంట్రల్ లైబ్రరీలో అత్యంత భద్రతతో ఉంచబడి ఉన్నాయని అధికారులు తెలిపారు. చేతితో రాసిన ఈ ప్రతులు దేశ చరిత్రలో అపూర్వమైన పత్రాలుగా గుర్తింపు పొందాయి. భవిష్యత్ తరాలకు ఈ విలువైన పత్రాలను అందించాలనే ఉద్దేశంతో వాటిని అత్యంత జాగ్రత్తగా సంరక్షించబడుతున్నాయి. రాజ్యాంగం ఆంగ్ల ప్రతిని ప్రముఖ కాలిగ్రాఫర్ ప్రేమ్ బిహారీ నారాయణ్ రైజాదా చేతిరాతతో రూపొందించగా, హిందీ వర్షన్‌ను మరో కళాకారుడు రాశారు. శాంతినికేతన్ 2 లో..

## రైతులను నిర్లక్ష్యం చేస్తున్న చంద్రబాబు

### పులివెందులలో అరటి తోటల్లో పర్యటించిన జగన్



మన గళం, అమరావతి : ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు రైతులను నిర్లక్ష్యం చేస్తున్నారని, ఈ నిర్లక్ష్యం కారణంగా ఆయనకు రైతుల ఆగ్రహం తప్పదని వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి తీవ్రంగా విమర్శించారు. పులివెందుల నియోజకవర్గంలోని బ్రహ్మణపల్లి గ్రామంలో అరటి తోటలను పరిశీలించిన అనంతరం ఆయన రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలో అరటి పంట పరిస్థితి దారుణంగా మారిపోయిందని జగన్ ఆవేదన వ్యక్తం 2 లో..

## రాజోలు నుంచి 'పల్లె పండగ 2.0' పనులకు శ్రీకారం



మన గళం, రాజోలు : రాష్ట్రవ్యాప్తంగా చేపడుతున్న 'పల్లె పండగ 2.0' కార్యక్రమాన్ని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాజోలు నియోజకవర్గంలోని శివకోడు గ్రామం నుండి అధికారికంగా ప్రారంభించారు. గ్రామీణ అభివృద్ధికి కొత్త దిశను చూపించే ఈ కార్యక్రమం 2 లో..

## ఢిల్లీలో తీవ్రమవుతున్న
# వాయు కాలుష్యం



ఆయన వ్యాఖ్యానించారు. వాయు కాలుష్య పరిస్థితుల నేపథ్యంలో వయోవృద్ధ న్యాయవాదులకు వర్చువల్ విధానంలో విచారణలకు హాజరయ్యే అవకాశం ఇవ్వాలని సీనియర్ న్యాయవాదులు రాకేష్ ద్వివేది, కపిల్ సిబల్ కోర్టును కోరారు. ఈ అంశంపై సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్ అంగీకరిస్తే, విచారణలను వర్చువల్ మోడ్‌లో నిర్వహించేందుకు ఏకరీతి నియమాలు తెచ్చేందుకు చర్యలు తీసుకుంటామని సీజేఐ చెప్పారు. గత రెండు వారాలుగా గాలి నాణ్యత సూచీలు ప్రమాద స్థాయికి పడిపోతున్న నేపథ్యంలో కోర్టు ముందే న్యాయవాదులను అప్రమత్తం చేసింది. సుప్రీంకోర్టు ధర్మాసనం, తీవ్రమైన కాలుష్యంలో న్యాయవాదులు కోర్టుకు వ్యక్తిగతంగా రావాల్సిన అవసరం లేదని, వారికి వర్చువల్ హియరింగ్ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని సూచించింది. ప్రధాన న్యాయమూర్తితో చర్చించి, వాయు కాలుష్య పరిస్థితులకు అనుగుణంగా మరిన్ని మార్గదర్శకాలు ఇచ్చే అవకాశం ఉందని ధర్మాసనం తెలిపింది. న్యాయవాదుల్లో 60 ఏళ్లు పైబడిన వారికి ఈ పరిస్థితులు మరింత ఇబ్బందికరంగా ఉన్నాయని కోర్టులో స్పష్టమైంది. ఇక పరిస్థితి తీవ్రరూపం దాల్చడంతో ఢిల్లీ పర్యావరణ శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల్లో పనిచేసే ఉద్యోగులలో సగం మంది ఇంటి నుంచే పనిచేయాలని ఆదేశించింది. పర్యావరణ పరిరక్షణ చట్టంలోని నిబంధనల ప్రకారం ఈ ఆదేశాలు జారీ కాగా, వాయు కాలుష్యం ప్రభావం తగ్గేదాకా ఈ చర్యలు కొనసాగనున్నాయని అధికారులు తెలిపారు.

## నవజాత శిశువుకు జైలులో ప్రత్యేక వసతులు

ఉంటుందని అత్తింటి కుటుంబం తీవ్రంగా అనుమానిస్తోంది. ఈ కేసు ఈ ఏడాది మార్చి 4న వెలుగులోకి వచ్చింది. ముస్కాన్ తన ప్రియుడితో కలిసి భర్త సౌరభ్ రాజ్‌పుత్‌ను హత్య చేసి, మృతదేహాన్ని ముక్కలుగా నరికి నీలిరంగు డ్రమ్‌లో దాచిన విషయం దేశవ్యాప్తంగా సంచలనానికి దారితీసింది. అనంతరం సిమ్లాలో విహరించిన ఈ జంట, మార్చి 17న తిరిగి మీరట్ చేరినప్పుడు మృతదేహాన్ని పారేయడానికి ప్రయత్నించగా పోలీసులకు దొరికిపోయిన సంగతి తెలిసిందే. అప్పటి నుంచి ముస్కాన్, సాహిల్ ఇద్దరూ జైలులో ఉన్నారు. ఏప్రిల్‌లో జైలులోని సాధారణ వైద్య పరీక్షల్లో ముస్కాన్ గర్భవతి అని గుర్తించగా, తాజాగా పుట్టిన ఆడ శిశువుతో పాటు ఆమెకు జైలులో ప్రత్యేక వసతులు కల్పిస్తున్నట్లు అధికారులు తెలిపారు. శిశువుకు అవసరమైన ఆహారం, దుస్తులు, వైద్య సదుపాయాలు అందించడంతో పాటు ఆరు సంవత్సరాల వయస్సు వరకు తల్లితో ఉంటే ఎలాంటి ఇబ్బంది లేదని జైలు సూపరింటెండెంట్ వీరేష్ రాజ్ శర్మ స్పష్టం చేశారు. ఇక అత్తింటి వారి అనుమానాలు మాత్రం మరింత తీవ్రమవుతున్నాయి. ప్రియుడి చేతనే గర్భం దాల్చిందని ఆరోపిస్తున్న సౌరభ్ కుటుంబ సభ్యులు, పుట్టిన శిశువుతో పాటు ముస్కాన్ తొలి సంతానమైన కుమార్తెకు కూడా డీఎన్‌ఏ పరీక్ష చేయాలని డిమాండ్ చేశారు. దీనికి సంబంధించి కోర్టును ఆశ్రయిస్తామని వారు మీడియాకు తెలిపారు. ముస్కాన్, భర్త సౌరభ్ పుట్టిన రోజునే ఆడ బిడ్డకు జన్మనివ్వడం కూడా కుటుంబంలో కొత్త అనుమానాలకు కారణమైంది.

## పార్లమెంట్ సెంట్రల్ లైబ్రరీలో
## భద్రపరిచిన రాజ్యాంగ అసలు ప్రతులు




కళాకారులు ప్రతీ పేజీని విశిష్టమైన చిత్రలేఖనంతో అలంకరించడం కూడా ఈ గ్రంథానికి ప్రత్యేకతను తీసుకువచ్చింది. పత్రాలు మొదట ఉన్ని వస్త్రాల్లో చుట్టి నాఫ్తలిన్ గుళికలు పెట్టి భద్రపరిచినా, దీర్ఘకాలిక రక్షణ కోసం 1994లో అమెరికాలో అనుసరించే ఆధునిక ప్రయోగాత్మక విధానాన్ని అంగీకరించారు. దీంతో భారత్ జాతీయ భౌతిక ప్రయోగశాల ప్రత్యేక గాజు పెట్టెలను రూపొందించింది. తదుపరి, ఆ గాజు పెట్టెలను హీలియంతో నింపి, తేమ, ఉష్ణోగ్రతలను నిరంతరం నియంత్రించే విధానాన్ని అమలు చేసింది. దీనివల్ల పేపర్ ఆక్సీకరణకు గురికాకుండా, సిరా మసకబారకుండా పత్రాలు శాశ్వత రక్షణలో ఉంటాయి. రాజ్యాంగ ముసాయిదా కమిటీ రూపొందించిన పత్రానికి 1949 నవంబర్ 26న ఆమోదం దక్కగా, 1950 జనవరి 26న అది అమల్లోకి వచ్చింది. భారతదేశం సార్వభౌమ, గణతంత్ర, ప్రజాస్వామ్య దేశంగా అవతరించిన చారిత్రక దినాన్ని గుర్తుచేస్తూ 2015లో అంబేద్కర్ 125వ జయంతి సంవత్సరం నుంచే నవంబర్ 26ను అధికారికంగా రాజ్యాంగ దినోత్సవంగా ప్రకటించారు. ఈ సందర్భంగా రాజ్యాంగ అసలు ప్రతుల సంరక్షణపై మళ్లీ ప్రజల దృష్టి నిలుస్తోంది.

# ఏపీ అసెంబ్లీలో అదరగొట్టిన విద్యార్థులు






వాదోపవాదాలు చోటుచేసుకున్నాయి. ఈ సందర్భంగా 'పిల్లల ఆన్‌లైన్ భద్రత మరియు సోషల్ మీడియా నియంత్రణ బిల్లు-2025', 'విద్యార్థి పర్యావరణ పరిరక్షణ చట్టం-2025' అనే రెండు కీలక బిల్లులు ప్రవేశపెట్టగా, పర్యావరణ బిల్లుపై ప్రతిపక్షం అభ్యంతరం వ్యక్తం చేసి వెల్‌లోకి దిగింది. స్పీకర్ సూచనలు పట్టించుకోకపోవడంతో మార్షల్స్ జోక్యంతో ఆందోళన సభ్యులను వెలుపలికి పంపించారు. అనంతరం రెండు బిల్లులు మూజువాణి ఓటింగ్ ద్వారా ఆమోదం పొందాయి. మొత్తం ప్రక్రియ విద్యార్థులకు ప్రాక్టికల్ ప్రజాస్వామ్య పాఠమైంది. మాక్ అసెంబ్లీ ముగిసిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు సభకు హాజరై విద్యార్థుల కోసం ప్రత్యేకంగా రూపొందించిన 'భారత రాజ్యాంగం' పుస్తకాన్ని ఆవిష్కరించారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ విద్యార్థులను అసెంబ్లీ, మండలి హాళ్లు చూపిస్తూ సభ పాత్రను వివరిస్తూ వారికి ప్రోత్సాహం అందించారు. ఈ కార్యక్రమం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ప్రజాస్వామ్య వ్యవస్థపై మరుపురాని అనుభూతిని అందించింది.

# ప్రకృతి వ్యవసాయంతో ఎక్కువ లాభాలు



ఎస్టీ రైతులకు వంద శాతం సబ్సిడీ అందిస్తుందన్నారు. ఇతరులకు 90 శాతం సబ్సిడీ ఉందన్నారు. నీటి సౌకర్యం ఉన్న భూముల్లో డ్రిప్ ఇరిగేషన్ ఏర్పాటు చేసుకోవాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. డిమాండ్ కు అనుగుణంగా రైతులు పంట సాగు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. మొన్న సైక్లోన్ ప్రభావిత ప్రాంతాల్లో ప్రకృతి వ్యవసాయం చేసిన పంటలు ఎక్కువ సంఖ్యలో నష్టం జరగలేదని, ప్రకృతి వ్యవసాయం తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు పొందుతాయని, రసాయనాలు వాడకపోవడం వలన భూమి సారవంతంగా ఉంటుందని కలెక్టర్ తెలిపారు. ప్రకృతి వ్యవసాయం చేస్తున్న మహిళా రైతు రాజకుమారి ని స్ఫూర్తిగా తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. రెండు ఎకరాల భూమి ఉన్న రైతు కూడా రెండు మూడు రకాల పంటలు సాగించాలని తెలిపారు. వాటితోపాటు పాడి పరిశ్రమ పశువులను పెంచడం ద్వారా ఆదాయంతో పాటు ప్రకృతి వ్యవసాయం చేయడానికి కూడా ఉపయోగపడుతుందని తెలిపారు. రైతులు పండించిన పంటలకు మార్కెటింగ్ సౌకర్యం కల్పించేందుకు వీలుగా చర్యలు తీసుకుంటున్నామని, జిల్లాలో కోల్డ్ స్టోరేజ్, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ల ఏర్పాటు పై ప్రభుత్వంనికి నివేదికలు పంపించామని, పురోగతి లో ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. అలాగే ప్రతి రైతు తప్పనిసరిగా సాయిల్ టెస్టింగ్ చేయించుకుని ఏ పంట అవసరమో ఆ పంటలను వేయాలని సూచించారు. రైతన్నా మీకోసం కార్యక్రమంలో రైతులు తెలిపిన సమస్యలను అగ్రికల్చర్ అసిస్టెంట్లు నమోదు చేస్తారని, వాటిని విపులంగా పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ గారు హామీ ఇచ్చారు. అనంతరం కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ ఇంటి, ఇంటికి వెళ్లి కరపత్రాలను అందజేసి రైతులకు అవగాహన కల్పించారు. సమావేశంలో ముందుగా రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజ్యాంగ పీఠికను చదివి పౌరులతో ప్రతిజ్ఞ చేయించారు. రాజ్యాంగం ప్రాముఖ్యతను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి, ఉద్యాన శాఖ అధికారి రాజ కృష్ణా రెడ్డి, పశుసంవర్ధక శాఖ అధికారి హేమంత్ కుమార్, ఓర్వకల్లు తహసిల్దార్ విద్యా సాగర్ , తదితరులు పాల్గొన్నారు.

# క్రీడల అభివృద్ధికి సహకారం అందించండి

ప్రాజెక్టులకు అనుమతులు ఇవ్వాలని ఆయనకు వివరాలు ఇచ్చారు. ఇండోర్ స్పోర్ట్స్ హాల్స్, సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్, ఫుట్‌బాల్ టర్ఫ్, స్క్వాష్ కోర్ట్ అవసరమని కేంద్ర మంత్రిని కోరారు. ఈ సౌకర్యాలు యువ ప్రతిభను పెంపొందించడమే కాకుండా, స్థానిక ఉద్యోగాలను సృష్టిస్తాయని, యువతకు బలమైన క్రీడా పర్యావరణ వ్యవస్థను నిర్మిస్తాయన్నారు. వీటన్నింటిపై కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించినట్లు మంత్రి టీజీ భరత్ పేర్కొన్నారు. కర్నూలు జిల్లాను క్రీడల పరంగా అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు తాను కృషి చేసినట్లు చెప్పారు. జిల్లా నుండి క్రీడాకారులు రాష్ట్రస్థాయి, జాతీయస్థాయి, అంతర్జాతీయ స్థాయిలో రాణించేందుకు అన్ని విధాల సహకారం అందిస్తానని చెప్పారు.

## రాజోలు నుంచి
## 'పల్లె పండగ 2.0' పనులకు శ్రీకారం



ద్వారా రాష్ట్ర ప్రభుత్వం విస్తృత లక్ష్యాలను సిద్ధం చేసుకుంది. మొత్తం 53,382 అభివృద్ధి పనులకు 6,787 కోట్ల అంచనా వ్యయం కేటాయించగా, 13,326 గ్రామాల్లో వీటిని దశలవారీగా అమలు చేయనున్నారు. గ్రామీణ మౌలిక వసతులు బలోపేతం చేసే దృష్టితో కొత్త రహదారులు, మినీ గోకులాలు, మేజిక్ డ్రెయిన్లు, పంచాయతీ భవనాలు వంటి కీలక పనులకు శ్రీకారం చుట్టినట్లు అధికారులు వివరించారు. గ్రామాల్లో సమగ్రాభివృద్ధి సాధించాలంటే ప్రతి ఇంటికి, ప్రతి పల్లెకు మౌలిక సదుపాయాలు చేరాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని రూపొందించింది. ప్రజలకు దగ్గరగా ఉండే ప్రాజెక్టులు అమలు చేస్తూ గ్రామీణ జీవన ప్రమాణాలను పెంచడమే ప్రధాన ఉద్దేశ్యమని ఉప ముఖ్యమంత్రి పేర్కొన్నారు. గ్రామస్థులతో మాట్లాడుతూ పవన్ కళ్యాణ్, పల్లె పండగ 2.0 ద్వారా గ్రామాల్లో శుభ్రత, పశుసంవర్ధక సేవలు, రహదారి కనెక్టివిటీ, భవన నిర్మాణాలు వంటి అనేక కీలక రంగాల్లో స్థిరమైన మార్పులు రావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రామీణ అభివృద్ధి పట్ల ప్రభుత్వ కట్టుబాటు స్పష్టంగా కనిపిస్తోందని ఆయన అన్నారు.

## రైతులను నిర్లక్ష్యం చేస్తున్న చంద్రబాబు

చేశారు. వ్యవసాయ రంగంలో ముందంజలో ఉన్న ఆంధ్రప్రదేశ్ నేడు దిగజారిపోయిందని ఆయన ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వంలో అరటి పంట టన్నుకు రూ.30 వేలు లభించగా, ప్రస్తుతం కూటమి హయాంలో రూ.2 వేలు కూడా లభించడం లేదని రైతుల పరిస్థితిని వివరించారు. గత 17 నెలల టీడీపీ కూటమి పాలనలో వరుసగా 16 విపత్తులు సంభవించిన ప్పటికీ, రైతులకు కనిష్ట సహాయం కూడా అందించలేదని జగన్ విమర్శించారు. అన్నదాత సుఖీభవ పథకంలో రూ.40 వేలు ఇస్తామని హామీ ఇచ్చి, రూ.10 వేలు కూడా ఇవ్వకుండా ప్రభుత్వం వెనక్కు తగ్గిందని మండిపడ్డారు. దీని వలన రైతుల సమస్యలు మరింతగా పెరిగాయని అన్నారు. రైతులకు గిట్టుబాటు ధరలు లేకపోవడంతో వారు భారీ నష్టాలను ఎదుర్కొంటున్నారని, కూటమి ప్రభుత్వం రైతుల సమస్యలను పూర్తిగా అపేక్షిస్తోందని జగన్ తీవ్రంగా అభియోగపెట్టారు.



మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

# లేఖనా కంపెనీని సీజ్ చేయాలి



మనగళం, కర్నూలు : కర్నూలు మండలం నిర్జూరు గ్రామంలో 18 మంది రైతులకు నకిలీ వరి విత్తనాలు అంటగట్టి రైతులకు నష్టం చేసిన లేఖన కంపెనీనితోపాటు కిసాన్ సీడ్స్ ను సీజ్ చేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి రామకృష్ణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఏ కృష్ణ డిమాండ్ చేశారు . ఈ మేరకు బుధవారం కిసాన్ సీడ్స్ షాపు ముందు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో బాధిత రైతులు ధర్నా చేశారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ నకిలీ విత్తనాలను అరికట్టడంలో వ్యవసాయ శాఖ అధికారులు ప్రభుత్వాలు విఫలమవుతున్నాయన్నారు. గత ఐదు వారాల క్రితం వరి విత్తనాలు నకిలీ విత్తనాలు సరఫరా చేశారని గౌరవ కలెక్టర్ కు రైతు సంఘం ఆధ్వర్యంలో బాధిత రైతులు పత్రం అందజేశారన్నారు. వెంటనే వ్యవసాయ, అగ్రికల్చర్ అధికారులతోపాటు శాస్త్రవేత్తలు నిర్జూరు రైతుల వరి పొలాలను పరిశీలించారన్నారు. ఈ విత్తనాలు నకిలీ విత్తనాలని, కేడీలు ఎక్కువగా ఉన్నాయని, ఒక ఎకరాకు 16 బస్తాలు నష్టపోయారని తెలియజేశారు. తక్షణమే నకిలీ విత్తనాలు సరఫరా చేసిన లేఖనా కంపెనీని సీజ్ చేయాలని, అమ్మిన కిసాన్ సీడ్స్ షాపుపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నిర్జూరు మాజీ సర్పంచ్ కృష్ణ, స్థానిక రైతులు వెంకటేశ్వర్లు, ఏం గిడ్డయ్య, బిడ్డయ్య, శ్రీనివాసులు, అయ్య స్వామి, సోమశేఖరు, శేషాద్రి తదితరులు పాల్గొన్నారు.

# సుబ్రహ్మణ్య స్వామి విశేష పూజలు



మనగళం, కర్నూలు సిటీ : కర్నూలు సూర్యనారాయణ స్వామి దేవాలయంలో మార్గశిర శుక్ల షష్ఠి, సుబ్రహ్మణ్య షష్ఠి శుభ సందర్భంగా శ్రీ షణ్ముఖ సుబ్రహ్మణ్య స్వామి వారికి అత్యంత విశేషంగా పూజలు నిర్వహించారు. కావడిసేవలు, అర్చనలు, సర్ప సూక్త విధానంగా పంచామృత అభిషేకాలు చేశారు. పూజలో మాజీ మంత్రి కేఈ ప్రభాకర్ సతిమణి ఇందిరమ్మ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు స్వామివారిని దర్శించుకుని పూజలు చేశారు. అర్చకులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

# ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం



మనగళం, కర్నూలు క్రైం : భారత రాజ్యాంగం ఆమోదించబడి నేటికి 76 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా బుధవారం కర్నూలు జిల్లా పోలీసు కార్యాలయంలో భారత రాజ్యాంగ రూపకర్త డా.బి.ఆర్ అంబేద్కర్ గారి చిత్రపటానికి సదరన్ రీజియన్ హోంగార్డు కమాండెంట్ యం. మహేష్ కుమార్, కర్నూలు అడిషనల్ ఎస్పీ జి. హుస్సేన్ పీరా , ఏ ఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణ మోహన్ పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన దేశానికి ఒక ప్రత్యేకమైన రాజ్యాంగం కావాలని అంబేద్కర్ లాంటి మహానుభావులు కృషి చేసి రాజ్యాంగాన్ని తీసుకువచ్చారన్నారు. రాజ్యాంగం ఆమోదించబడి నేటికి 76 వసంతాలు పూర్తిచేసుకున్న సందర్భంగా ఈ దినోత్సవ వేడుకలను జరుపుకోవడం చాలా గర్వకారణమన్నారు. అనంతరం రాజ్యాంగ దినోత్సవ ప్రాధాన్యతను వివరించారు. అందరితో భారత రాజ్యాంగ పీఠికను చదివి వినిపించి, ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కర్నూల్ డీఎస్పీ బాబు ప్రసాద్, హోంగార్డు డీఎస్పీ ప్రసాద్, ఆర్ ఐలు నారాయణ, జావేద్, పోతల రాజు , ఆర్ ఎస్సైలు, ఎఆర్ పోలీసు సిబ్బంది, స్పెషల్ పార్టీ పోలీసులు పాల్గొన్నారు.

# కార్మిక, రైతాంగ వ్యతిరేక చట్టాలను ఉపసంహరించుకోవాలి




మనగళం, ఎమ్మినూరు : కార్మిక, రైతాంగ వ్యతిరేక చట్టాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే ఉపసంహరించుకోవాలని ఐఎఫ్.టీయూ జిల్లా నాయకులు ఎస్.బాలరాజు, ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి ఎం.సత్యన్న డిమాండ్ చేశారు. రాష్ట్ర కార్మిక రైతు సంఘాల ఐక్య కార్యాచరణ సంఘాల పిలుపు మేరకు స్థానిక ఎమ్మిగనూరు పట్టణంలోని సోమప్ప సర్కిల్ నందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం రైతు వ్యతిరేక చట్టాలను తీసుకువచ్చి కార్పొరేట్ కంపెనీలకు దేశ సంపదను దోచిపెడుతున్నారన్నారు. నేటి వరకు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పంట నష్టపరిహారం రాష్ట్రాలకు అందలేదని తెలిపారు. పంటకు కనీస మద్దతు ధర ప్రకటించ పోవడంతో రైతంగం తీవ్రంగా నష్టపోయారని అన్నారు. రాష్ట్రంలోని ప్రధానమైన వరి, పత్తి ,జొన్న మొక్కజొన్న, టమోటా ,మిరప పండించిన పంటలు అధిక వర్షాల వల్ల పూర్తిగా దెబ్బ తిన్నాయని తెలిపారు. కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను నాలుగు లేబర్ కోడులుగా విభజించడం వలన కార్మికుల హక్కులను కేంద్ర ప్రభుత్వం కాలరాస్తుందని అన్నారు. కార్మికులకు ఎనిమిది గంటల పని విధానం పెంచి 12 గంటలు చేయడం వలన కార్మికులపై తీవ్ర ఒత్తిడి పెరుగుతుందని వ్యక్తం చేశారు. కార్మికులకు ఉద్యోగ భద్రత, ఉపాధి కల్పన సరైన స్పష్టత ఇవ్వకుండా కేంద్ర ప్రభుత్వం వారి జీవితాలతో చెలగాటమాడుతుందని ఆరోపించారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఈ దేశ ప్రజల ఆకాంక్షను ప్రజల్లో ముందుకు తీసుకుపోవడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని, తక్షణమే కార్మిక రైతాంగ వ్యతిరేక చట్టాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు బాబు, మల్లికార్జున, నరసింహులు, రాముడు, ఎల్లప్ప, జయరాజ్, నాగార్జున, మరెప్ప, ఎస్.రాజు, ఏసన్న, గిరిలింగన్న, రాజు, వీరంజినేయులు, సంజన్న,వెంకటేష్, బాబు, ఉరుకుంద గౌడ్, తిప్పన్న తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగాన్ని గౌరవించి అనుసరించాలి

– డీఆర్ఓ వెంకటనారాయణమ్మ



మనగళం, కర్నూలు కలెక్టరేట్ : రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరు గౌరవించి అనుసరించాలని డీఆర్ఓ వెంకటనారాయణమ్మ పేర్కొన్నారు. బుధవారం ఉదయం డీఆర్ఓ ఛాంబర్ లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అంబేద్కర్ 125 వ జన్మదిన సందర్భంగా కేంద్ర ప్రభుత్వం 2015లో నవంబర్ 26 ను రాజ్యాంగ దినోత్సవంగా ప్రకటించడం జరిగింది. ఈ సందర్భంగా డీఆర్ఓ మాట్లాడుతూ భారతదేశం స్వాతంత్రం పొందిన తర్వాత మన దేశానికి అవసరమైన రాజ్యాంగాన్ని ఏర్పాటు చేయ డానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, కొంతమంది సహాయకుల తో రాజ్యాంగాన్ని తయారుచేశారన్నారు. ప్రతి పౌరునికి రాజ్యాంగం ద్వారా హక్కులు కల్పించడం జరిగిందని , ఈ హక్కులను కాపాడుకోవడానికి రాజ్యాంగాన్ని గౌరవించడం మన అందరి బాధ్యత అని తెలియజేశారు. ఇప్పుడు మనం పొందుతున్న స్వేచ్ఛ , ప్రతి సౌకర్యము , హక్కులు మనకు రాజ్యాంగం ద్వారా కల్పించబడినదే అని డీఆర్ఓ తెలిపారు. ఈ సందర్భంగా రాజ్యాంగాన్ని గౌరవిస్తూ , అనుసరిస్తూ కాపాడుతామని డీఆర్ఓ అందరిచే ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో కలెక్టరేట్ సూపర్ఇండెంట్ లు వెంకటేశ్వర్లు, ప్రకాష్ బాబు, ఇంద్రాణి, డిప్యూటీ తాహసీల్దారులు , సీనియర్ అసిస్టెంట్లు సిబ్బంది పాల్గొన్నారు.

# దేశ సమైక్యతకు రాజ్యాంగమే మూలం

– నగరపాలక అదనపు కమిషనర్ ఆర్జీవీ కృష్ణ



మనగళం, కర్నూలు కార్పొరేషన్ : దేశ సమైక్యత, సమగ్రతకు రాజ్యాంగమే మూలమని నగరపాలక అదనపు కమిషనర్ ఆర్జీవీ కృష్ణ పేర్కొన్నారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా నగరపాలక కార్యాలయంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి అదనపు కమిషనర్, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, సిబ్బందితో కలిసి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ.. రాజ్యాంగం భారతదేశాన్ని ఐక్యంగా నిలబెట్టి ప్రజలందరికీ సమాన హక్కులు కల్పించిందన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థ పరిరక్షణకు రాజ్యాంగం ఏకైక బలమైన ఆధారమని పేర్కొన్నారు. డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. దేశ ప్రజలందరినీ సమైక్యంగా ఉంచడంలో భారత రాజ్యాంగం కీలకపాత్ర పోషిస్తోందని, ప్రజాస్వామ్య పునాదులను నిలబెట్టేది కూడా రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులేనన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ క్రాంతి కుమార్, సూపరింటెండెంట్ రామకృష్ణ, మంజూర్ బాషా, సిబ్బంది శ్రీకాంత్, శ్రీదేవి, అనంత వెంకటేష్, కుమార్, వీరకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యానికి హక్కులే పునాదులు

– డాక్టర్ వేణు గోపాల్, సీఈఓ సెట్కూరు





మనగళం, కర్నూలు సిటీ : డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాల, వెల్దుర్తి లో జిల్లా యువజన సంక్షేమ శాఖ %-% సెట్కూరు ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సెట్కూరు సీఈఓ డాక్టర్ వేణు గోపాల్ మాట్లాడుతూ దేశంలో నివసించే అన్ని మతాల ప్రజల మధ్య ఐక్యత, సమానత్వం నెలకొనేలా, ఎటువంటి వివక్షకు తావులేకుండా ప్రతి పౌరుడికి హక్కులు కల్పించే విధంగా భారత రాజ్యాంగాన్ని రూపకల్పన చేశారని పేర్కొన్నారు. భారత రాజ్యాంగ ప్రవేశిక, దేశ పౌరులందరికీ న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం ప్రసాదించడంతో పాటు, వారి మధ్య సోదరభావాన్ని ప్రోత్సహించే లక్ష్యాలను స్పష్టంగా ప్రతిపాదిస్తుందని తెలిపారు. ప్రజాస్వామ్య వ్యవస్థ బలపడటానికి ప్రతి పౌరుడికి లభించే హక్కులే పునాదిగా నిలుస్తాయని, నేటి భారతదేశంలో అన్ని వర్గాల ప్రజలకు వివిధ రంగాల్లో లభిస్తున్న సమాన అవకాశాలన్నీ రాజ్యాంగ మహోన్నతతకు నిదర్శనమని వ్యాఖ్యానించారు. తహసీల్దార్ చంద్రశేఖర్ వర్మ మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని ఆమోదించిన జ్ఞాపకార్థంగా ప్రతి సంవత్సరం నవంబర్ 26న దేశవ్యాప్తంగా రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహిస్తారని వివరించారు. 1949 నవంబర్ 26న భారత రాజ్యాంగ సభ రాజ్యాంగాన్ని ఆమోదించగా, 1950 జనవరి 26న అది అమలులోకి వచ్చి భారతదేశాన్ని సర్వసత్తాక, లౌకిక, ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంగా ప్రకటించినట్లు చెప్పారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 125వ జయంతి సంవత్సరం సందర్భంగా, 2015లో కేంద్ర ప్రభుత్వం నవంబర్ 26ను అధికారికంగా 'రాజ్యాంగ దినోత్సవం'గా ప్రకటించిందని గుర్తు చేశారు. ఆ సంవత్సరం నుండి ప్రతి ఏడాది ఈ దినాన్ని రాజ్యాంగ విలువలను స్మరించుకునే రోజు గా దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మీ ప్రసూనా రాజ్యాంగం ప్రాముఖ్యతను వివరించారు. రాజ్యాంగంపై అవగాహన పెంపొందించేందుకు విద్యార్థుల కోసం ప్రసంగం, వ్యాసరచన , పెయింటింగ్, క్విజ్ పోటీలను నిర్వహించారు. విజేతలైన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేసి వారిని అభినందించారు. కార్యక్రమంలో సెట్కూరు సూపరింటెండెంట్ శ్యామ్ బాబు, అధ్యాపకులు వరలక్ష్మి, అరుణ పాల్గొన్నారు.

# ఘనంగా రాజ్యాంగ దినోత్సవం



మనగళం, కౌతాళం : కౌతాళం మండలం ఏరిగేరి గ్రామంలో 75వ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, మహాత్మా జ్యోతిరావు ఫూలే విగ్రహాలకు మంత్రాలయం టిడిపి ఇన్‌చార్జి ఎన్. రాఘవేంద్ర రెడ్డి, కౌతాళం మండల అధ్యక్షులు సురేష్ నాయుడు, యువ నాయకులు ఎన్.రాజారెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూరాజ్యాంగ నిర్మాణానికి ప్రాణత్యాగం చేసిన మహానుభావుల విలువలు, భావాలు ప్రతి పౌరుడి జీవితానికి దారిదీపమని తెలిపారు. సమాజ సమానత్వం, విద్య, అవకాశాలుప్రతి ఒక్కరికీ అందేలా పనిచేయడం మన బాధ్యత అని పేర్కొన్నారు.

# రైతు, కార్మిక హక్కులను హరిస్తున్న చట్టాలను రద్దు చేయాలి

మనగళం, కర్నూలు సిటీ : రైతు, కార్మిక చట్టాలైన నాలుగు లేబర్ కొడ్ లను అమలు చేస్తున్న నల్ల చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఆర్ఎస్ రోడ్డు సర్కిల్ నుంచి రైల్వే స్టేషన్ వరకు కిసాన్ కాంగ్రెస్, కార్మిక, రైతు సంఘాల ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఐఎన్ టీయూసీ జిల్లా అధ్యక్షులు బి బతుకన్న, మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ కే రాఘవేందర్ రెడ్డి, ఐఎన్టీయూసీ సిటీ అధ్యక్షులు రేపల్లె ప్రతాప్, కార్మిక సంఘాల నాయకులు మహేష్, జేమ్స్, ఆనందం, రైతులు, కార్మికులు పాల్గొన్నారు

## ప్రతి పౌరుడు భారత రాజ్యాంగానికి కట్టుబడి ఉండాలి

– కర్నూలు జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి



మనగళం, కర్నూలు సిటీ : సమాజంలో ప్రతి పౌరుడు భారత రాజ్యాంగానికి కట్టుబడి ఉండాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి తెలిపారు. బుధవారం ఓర్వకల్లు మండలం ఉయ్యాలవాడ గ్రామంలో భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా భారత రాజ్యాంగ పీఠికను చదివి కలెక్టర్ పౌరులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 1949, నవంబర్ 26 న భారత రాజ్యాంగాన్ని దత్తత చేసుకోవడం జరిగిందని, 1950 జనవరి 26న రాజ్యాంగం అమల్లోకి వచ్చిందని కలెక్టర్ తెలిపారు. నవంబర్ 26 న రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకుంటారన్నారు. డా.బాబా సాహెబ్ అంబేద్కర్ నేతృత్వంలో రాజ్యాంగంలో పౌరుల మౌలిక హక్కులు, విధులు, బాధ్యతలు, స్వేచ్ఛ,సమానత్వం, ఆర్థిక,సామాజిక న్యాయం వంటి అంశాలను స్పష్టంగా పొందుపరచి ఒక గ్రంథంగా మనకు అందించారని కలెక్టర్ పేర్కొన్నారు. రాజ్యాంగం దేశ ప్రజలకు ఉన్న అత్యున్నత గ్రంథం అని, అందులో పేర్కొన్న న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం వంటి విలువలను ప్రతి పౌరుడు గౌరవించి ఆచరించాలన్నారు. ప్రజాస్వామ్య బలపరచడంలో ప్రతి పౌరుడు తన పాత్రను నిర్వర్తించాల్సిన అవసరాన్ని కలెక్టర్ గుర్తుచేశారు. డా.బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా నిర్దేశించిన విలువలను పాటిస్తూ, వారి ఆశయాలను సాధించేలా ముందుకు వెళ్ళాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి, ఉద్యాన శాఖ అధికారి రాజాకృష్ణ రెడ్డి, పశుసంవర్ధక శాఖ అధికారి హేమంత్ కుమార్, ఓర్వకల్లు తహసిల్దార్ విద్యా సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ కాలేజ్ లో రాజ్యాంగ దినోత్సవం




మనగళం, కర్నూలు సిటీ : కర్నూలు బి. క్యాంపులోని డిగ్రీ కాలేజీ (ఫర్ మెన్)లో ఏర్పాటు చేసిన రాజ్యాంగ దినోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి హాజరయ్యారు. ఈ సదస్సులో ఆయన రాజ్యాంగ దినోత్సవ ప్రత్యేకతను, వరకట్న నిరోధక చట్టాలు గురించి, ఉచిత న్యాయ సేవల గురించి విద్యార్థులకు వివరించారు. సీనియర్ న్యాయవాది వై. జయరాజు మాట్లడుతూ రాజ్యాంగ గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని తెలిపారు. అనంతరం కాలేజీ నందు రాజ్యాంగ దినోత్సవం, వరకట్న వ్యతిరేక దినోత్సవం పై నిర్వహించిన వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు సర్టిఫికెట్లు జడ్జి చేతుల మీదగా అందించారు. ఈ సదస్సులో కళాశాల వైస్ ప్రిన్సిపాల్స్ జె. హేమంత్, సత్యనారాయణ, లీగల్ సర్వీసెస్ మెంబర్ డాక్టర్ రాయపాటి శ్రీనివాసులు, న్యాయవాది రవికుమార్, విశ్రాంత డిప్యూటీ కలెక్టర్ త్రినాథ్ కుమార్, టీమ్ సి. ఐ. సృజన్ కుమార్, మెంబర్ మాసూమ్ వలి, అధ్యాపకులు డాక్టర్ ఫక్రునిషా బేగం, డాక్టర్ వింధ్యవాసినీ దేవి, నాగరాజు విద్యార్థులు పాల్గొన్నారు

## రాజ్యాంగాన్ని పరిరక్షించుకుందాం




మనగళం, కర్నూలు సిటీ : ప్రసూన లా కాలేజీ లో రాజ్యాంగ దినోత్సవం, రకట్న వ్యతిరేక దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి మాట్లాడుతూ రాజ్యాంగ పరిరక్షణ ప్రతి న్యాయ విద్యార్థి యొక్క విధి అన్నారు. రాజ్యాంగ హక్కులే కాదు భాద్యతలు కూడ విద్యార్థులు గుర్తించుకోవాలని సూచించారు. ఉచిత న్యాయాన్ని ప్రతి పేదవాడికి అందజేయడంలో విద్యార్థులు భాగస్వాములు కావాలని, ప్రతి విద్యార్థి వరకట్ననికి వ్యతిరేకంగా ప్రతిజ్ఞ తీసుకోవాన్నారు. ప్రతిఒక్కరూ వరకట్న నిర్మూలనకు కృషి చేయాలని తెలియజేశారు. భారత రాజ్యాంగ పీఠికని స్మరించారు. ఈ వరకట్న నిషేధ చట్టం 1961 ప్రకారం వరకట్నం ఇవ్వటం లేదా తీసుకోవటం నేరమని, శిక్షలు కూడా కలవని తెలిపారు. అనంతరం రాజ్యాంగంపై నిర్వహించిన వ్యాస రచన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందజేశారు. కార్యక్రమంలో ఇంచార్జి చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫేన్స్ కౌన్సెల్ శివరాం, శ్రీ ప్రసూన లా కాలేజీ ప్రిన్సిపల్ శివాజీ రావు, లా కాలేజీ ప్రొఫెసర్స్ మహఫుజ్ పాషా,రావుఫ్, సునీత, మహబూబ్, న్యాయవాదులు రంగా రవి కుమార్, పాపారావు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించాలి



మనగళం, కర్నూలు కార్పొరేషన్ : ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ నియమాలు%-%2016 ప్రకారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జారీ చేసిన ఆదేశాలను అనుసరించి నగరంలో ప్లాస్టిక్ వినియోగ నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టుతున్నట్లు నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ తెలిపారు. బుధవారం ఆయన పారిశుధ్య విభాగ సిబ్బందితో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్లాస్టిక్ వ్యర్థాల తగ్గింపు, నిషేధిత ప్లాస్టిక్ నిర్మూలన, సింగిల్%-%యూజ్ ప్లాస్టిక్ పూర్తిస్థాయి అరికట్టింపుపై దశలవారీ చర్యలు తీసుకోవాలని కమిషనర్ అధికారులకు దిశానిర్దేశాలు ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే జిల్లాస్థాయి కమిటీ ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేసిన విషయాన్ని కమిషనర్ తెలిపారు. ఈ కమిటీలో జాయింట్ కలెక్టర్ (చైర్మన్), కమిషనర్ (కన్వీనర్), డిస్ట్రిక్ట్ ఇండస్ట్రీస్ సెంటర్, లేబర్ శాఖ, వెయిట్స్ అండ్ మెజర్‌మెంట్స్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్, సిపెట్, మాన్యుఫాక్చరింగ్ అసోసియేషన్ ప్రతినిధులు సభ్యులుగా ఉంటారని తెలిపారు. కమిటీ ప్రతి నెలా సమావేశమై మున్సిపల్ స్థాయి కమిటీ నివేదికలను సమీక్షించి తదనుగుణంగా అమలు చర్యలు తీసుకుంటుందని వివరించారు. నగరపాలక పరిధిలో ప్లాస్టిక్ వ్యర్థాల నియంత్రణను మరింత వేగవంతం చేయాలని సంబంధిత విభాగ సిబ్బందికి కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు. నిషేధిత ప్లాస్టిక్‌పై క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించి, ఉల్లంఘనలు గుర్తించిన చోట నిబంధనల ప్రకారం చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజల్లో ప్రత్యామ్నాయ వినియోగాలను ప్రోత్సహించేలా విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కమిషనర్ పేర్కొన్నారు. ఇతర శాఖలతో సమన్వయం చేసుకుంటూ ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణను సమర్థవంతంగా అమలు చేయాలని కమిషనర్ ఆదేశించారు. జిల్లాస్థాయి కమిటీ నిర్ణయాల మేరకు చేపట్టిన చర్యల వివరాలను సమయానుసారంగా నివేదిక రూపంలో సమర్పించాలని ఆయన స్పష్టం చేశారు

## పారిశుద్ధ్య కార్మికులకు అగ్రిమెంట్ ప్రకారం జీతం ఇవ్వాలి

మనగళం, కర్నూలు సిటీ : కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల,మెడికల్ కాలేజ్,నర్సింగ్ కాలేజీ హాస్టల్,కంటి ఆసుపత్రి, క్యాన్సర్ ఇన్స్టిట్యూట్లలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు అగ్రిమెంటులో ఉన్న ప్రకారం జీత%శీ% ఇవ్వాలని,వేధింపులు ఆపాలని కోరుతూ సీఐటీయూ నగర ఉపాధ్యక్షులు సోలామన్ రాజు ఆధ్వర్యంలో పద్మావతి ఫెర్టిలిటీ ఏజెన్సీ ఆఫీసులో నగర ప్రధాన కార్యదర్శి విజయరామాంజనేయులు, హమాలి యూనియన్ రాష్ట్ర నాయకులు ఆర్.కృష్ణ,నగర ఉపాధ్యక్షులు కుమార్, నాగరాజు గార్లు ఏజెన్సీ మేనేజర్ ఆనంద్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. కార్మికుల ఇబ్బందులు, బాధలు అయనకు వివరిస్తూ అగ్రిమెంట్ ఉన్న ప్రకారం కాకుండా కార్మికులకు తక్కువ శాతంజీతం ఇచ్చారని, కార్మికులకు హమాలి,గౌండ పని ఇతర పనులను అప్పజెప్పుతూ కార్మికులను వేధిస్తున్నారని తెలిపారు. కార్మికులకు వర్క్ మెటీరియల్ సేఫ్టీ మెటీరియల్ ఇవ్వడంలో కొంతమంది సూపర్వైజర్లు జాప్యం చేస్తూ వర్కర్లను ముద్దాయిలను చేస్తూ ఇబ్బంది పెడుతున్నారని తెలిపారు. నెల రోజులు పూర్తిగా పని చేసిన కార్మికులకు ఈఎస్ఐ, పీఎఫ్ తో పాటు ఏజెన్సీ సర్వీస్ ఛార్జ్ లు పోగా డే ఆఫ్ జీతాలతో కలిపి రూ.13960 ఇవ్వాల్సిన జీతాన్ని తక్కువగా ఇచ్చారని గుర్తు చేశారు.మనగళం, కర్నూలు సిటీ : కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల,మెడికల్ కాలేజ్,నర్సింగ్ కాలేజీ హాస్టల్,కంటి ఆసుపత్రి, క్యాన్సర్ ఇన్స్టిట్యూట్లలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు అగ్రిమెంటులో ఉన్న ప్రకారం జీత%శీ% ఇవ్వాలని,వేధింపులు ఆపాలని కోరుతూ సీఐటీయూ నగర ఉపాధ్యక్షులు సోలామన్ రాజు ఆధ్వర్యంలో పద్మావతి ఫెర్టిలిటీ ఏజెన్సీ ఆఫీసులో నగర ప్రధాన కార్యదర్శి విజయరామాంజనేయులు, హమాలి యూనియన్ రాష్ట్ర నాయకులు ఆర్.కృష్ణ,నగర ఉపాధ్యక్షులు కుమార్, నాగరాజు గార్లు ఏజెన్సీ మేనేజర్ ఆనంద్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. కార్మికుల ఇబ్బందులు,బాధలు అయనకు వివరిస్తూ అగ్రిమెంట్ ఉన్న ప్రకారం కాకుండా కార్మికులకు తక్కువ శాతంజీతం ఇచ్చారని, కార్మికులకు హమాలి,గౌండ పని ఇతర పనులను అప్పజెప్పుతూ కార్మికులను వేధిస్తున్నారని తెలిపారు. కార్మికులకు వర్క్ మెటీరియల్ సేఫ్టీ మెటీరియల్ ఇవ్వడంలో కొంతమంది సూపర్వైజర్లు జాప్యం చేస్తూ వర్కర్లను ముద్దాయిలను చేస్తూ ఇబ్బంది పెడుతున్నారని తెలిపారు. నెల రోజులు పూర్తిగా పని చేసిన కార్మికులకు ఈఎస్ఐ, పీఎఫ్ తో పాటు ఏజెన్సీ సర్వీస్ ఛార్జ్ లు పోగా డే ఆఫ్ జీతాలతో కలిపి రూ.13960 ఇవ్వాల్సిన జీతాన్ని తక్కువగా ఇచ్చారని గుర్తు చేశారు.

## పత్తి రైతులకు అనుకూలంగా వ్యవహరించండి

– జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్

మనగళం, ఆదోని : :- పత్తి రైతుల కు అనుకూలంగా వ్యవహరించి పత్తి కొనుగోలు చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్ కోరారు. బుధవారం ఉదయం ఆదోని పత్తి మిల్లులో జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్ సిసిఐ ద్వారా పత్తి కొనుగోలు జరుగుతున్న విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పత్తి రైతుల పంటలను సిసిఐ వారు ప్రభుత్వ నిబంధనల మేరకు అర్థం చేసుకొని కొనుగోలు చేయాలని కోరారు. ఈ సంవత్సరం రైతులు అకాల వర్షాలు వల్ల దాదాపు అన్ని పంటలు తీవ్రంగా నష్టపోయారని, అందులో పత్తి కూడా ఉన్నదని కావున జిన్నింగ్ మిల్లుల వారు ఈ విషయాన్ని గ్రహించి రైతుల కు అనుకూలంగా వ్యవహరించి కొనుగోలు చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా సీసీఐ వారు నిరాకరించిన రంగు మారిన పత్తిని మరియు చెమ్మ చేరిన పత్తిని జాయింట్ కలెక్టర్ కు చూపించారు. సీసీఐ వారు నిరాకరించిన పత్తిని మిల్లు యజమానులు రైతులను ఇబ్బంది పెట్టకుండా తప్పక మంచి ధర ఇచ్చి కొనుగోలు చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఆదోని ఇన్చార్జి సబ్ కలెక్టర్ కొండయ్య , ఇన్చార్జ్ ఆదోని తహసీల్దార్ బాబు, మార్కెట్ యార్డ్ సెక్రటరీ గోవిందప్ప పాల్గొన్నారు.

## గోరంట్ల లద్దగిరి మరియు అనుగొండ గ్రామాలలో రైతన్న మీకోసం కార్యక్రమం






మన గళం కోడుమూరు: కోడుమూరు మండలంలోని గోరంట్ల మరియు లద్దగిరి మరియు అనుగొండ గ్రామాలలో రైతన్న మీకోసం కార్యక్రమంలో కోడుమూరు ఎం ఏ ఓ రవి ప్రకాష్ ఆధ్వర్యంలో గోరెంట్ల మరియు లద్దగిరి అనుగొండ గ్రామాల్లోని రైతుల వారి ఇంటి దగ్గరికి మరియు రచ్చకట్టల దగ్గరకు వ్యవసాయ అధికారులు స్వయంగా వెళ్లి వారి వివరాలను సేకరించి వారికి వ్యవసాయం లాభసాటి కొరకు సూచనలు తెలియజేశారు అలాగే వారికి ప్రభుత్వం నుంచి అవసరమైనటువంటి పనిముట్లు మరియు పథకాల వివరాలను వారి నుంచి సేకరించారు ఈ కార్యక్రమంలో గోరంట్ల గ్రామంలో సర్పంచ్ బాలకృష్ణ మరియు మండల టిడిపి కన్వీనర్ ఎల్ రామకృష్ణారెడ్డి మరియు ఆయా గ్రామాల రైతులు మరియు రైతు సేవ కేంద్రం సిబ్బంది మరియు విఆర్వోలు పాల్గొనడం జరిగినది.

## ఆలూరు సొసైటీ సింగిల్ విండో డైరెక్టర్ గా ఎస్.సునంద.

( ఆలూరు మనగళం ): ఆలూరు మండలం సింగిల్ విండో డైరెక్టర్ గా ఆలూరు నియోజకవర్గం జనసేన పార్టీ ఐ.టి కోర్డినేటర్ బోయ రంజిత్ కుమార్ మాతృమూర్తి, ఎస్.సునంద నియమితులయ్యారు. ఆలూరు సొసైటీ సింగల్ విండో డైరెక్టర్ గా ఎస్. సునంద కు ఈ అవకాశం కలిపించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, జనసేన పార్టీ కర్నూలు జిల్లా అధ్యక్షులు సురేష్ బాబు, మరియు ఆలూరు నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జి తెర్నేకల్ వెంకప్పకు, టీడీపీ ఆలూరు నియోజకవర్గం ఇంచార్జి వైకుంఠం జ్యోతి, మరియు టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వైకుంఠం శివప్రసాద్, అలాగే సంబంధిత శాఖ అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమలో ఆలూరు నియోజకవర్గం జనసేన పార్టీ ఐ.టి కోర్డినేటర్ బోయ రంజిత్ కుమార్ మరియు జనసేన నాయకులు, శేఖర్, మున్నా, ఛత్రపతి, విజయ్, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

# సంపాదకీయం

రాజ్యాంగం ఐక్యతా రాగం కావాలె

మన దేశంలో నవంబర్ 26వ తేదీన 'సంవిధాన్ దివాస్' లేదా 'రాజ్యాంగ దినోత్సవం' పేరుతో వేడుక చేసుకోవటం గత పదేండ్లుగా వస్తున్న ఒక మంచి సంప్రదాయం. అంతకుమునుపు మనకు ఈ ఆనవాయితీ లేదు. ఈ వేడుక నరేంద్ర మోదీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం 2015లో నాంది పలికింది. స్వతంత్ర భారత దేశానికి ముసాయిదా రాజ్యాంగాన్ని రాజ్యాంగ సభ 1949 నవంబర్ 26న అంతిమంగా ఆమోదించిన విషయం తెలిసిందే. ఆ రోజు తర్వాత రాజ్యాంగసభ తన పనిని విజయవంతంగా ముగించుకొని, స్వతంత్ర భరతభూమి మీద ఎన్నికలు జరిగేవరకు తాత్కాలిక పార్లమెంట్‌గా అవతరించింది. ఆ విధంగా ఎంతో విశేషమైన చారిత్రక ప్రాముఖ్యాన్ని సంతరించుకున్నది నవంబర్ 26వ తేదీ. ఎందుకో గానీ, 2015కి ముందు ప్రభుత్వాలు నవంబర్ 26 ప్రాముఖ్యాన్ని గుర్తించలేదు. గతం సంగతి ఎలా ఉన్నా నేడు ఆ దినం ప్రాముఖ్యాన్ని గుర్తించి గౌరవించటం వేడుక చేసుకోవటం హర్షించదగిన పరిణామం. రాజ్యాంగాన్ని నిర్మించటానికి బ్రిటిష్ పాలనలో ఒక రాజ్యాంగ సభను ఏర్పాటు చెయ్యటం గొప్ప ముందడుగు. స్వతంత్ర సమరయోధులు, న్యాయ నిపుణులు, మేధావులు సభ్యులుగా ఉన్న రాజ్యాంగసభ 1946 డిసెంబర్ 9న మొదటిసారి సమావేశమై 1,083 రోజుల పాటు పనిచేసి సుదీర్ఘ చర్చలు జరిపి 1949, నవంబర్ 26న మన ముసాయిదా రాజ్యాంగానికి ఆమోద ముద్ర వేసింది. ముసాయిదా అని ఎందుకంటున్నారంటే మన రాజ్యాంగం అమల్లోకి వచ్చింది 1950 జనవరి 26న కనుక. అప్పటివరకు అది ముసాయిదానే. రాజ్యాంగం అమల్లోకి వచ్చిన జనవరి 26ని ఏటా గణతంత్ర దినోత్సవంగా అత్యంత వైభవంగా వేడుక చేసుకోవటం అందరికీ తెలిసిందే. 2015 నుంచి ఏటా నవంబర్ 26వ తేదీని రాజ్యాంగ దినోత్సవంగా వేడుక చేసుకొనే సంప్రదాయం ఇంకా బాల్యావస్థలోనే ఉన్నది. ప్రజల ఆలోచనావిధానంలో ఈ దినం అంతర్లీనం కావాల్సిన అవసరం ఉన్నది. మన రాజ్యాంగం ఒక గ్రంథమే కాదు, అది కేవలం ఒక ప్రాథమిక చట్టం కూడా కాదు. ప్రజల ఆశలకు, ఆశయాలకు, కలలకు, కోరికలకు మన రాజ్యాంగం ఒక నిర్దిష్టమైన ప్రతిబింబం. 5 వేల ఏండ్ల చరిత్ర కలిగిన ఈ భూమి మీద పరిపాలన రాజ్యాంగబద్ధంగా జరగాలని మనకు మనం చేసుకున్న మొట్టమొదటి ప్రతిజ్ఞ. ఎన్నో వేల ఏండ్లుగా కులం, మతం, లింగం, భాష, ప్రాంతం అన్న సంకుచిత విభేదాలు, వివక్షతలతో తన శక్తిని కోల్పోయి విదేశీ దాస్య శృంఖలాలలో బతికిన ఈ భారత భూమి మొట్టమొదటిసారి ఒక అధునాతన రాజ్యాంగ వ్యవస్థ నిర్మా ణం పూర్తిచేసుకున్న శుభదినం నవంబర్ 26. మనిషికి మనిషికి మధ్య అసమానతలను సృష్టిం చి ఇది సనాతన ధర్మం అని నమ్మించిన సామాజిక వ్యవస్థ మనది. ఈ అసమానతల అగాధా లు ప్రజల్లో ఐకమత్యాన్ని నిర్వీర్యం చేసి ఒక జాతి గా నిలబడటానికి, అభివృద్ధిని సాధించటానికి అడ్డుగోడలుగా నిలిచినవి. ఈ దుస్థితికి సనాతన ధర్మం అనే పేరు తగిలించి ప్రజల్లో దీని పట్ల వ్యతిరేకత రాకుండా జాగ్రత్తపడినవి కొన్ని స్వార్థపరశక్తులు. ఒకే ఒక్క పెన్నుపోటుతో కులం,మతం, లింగం సృష్టించిన అడ్డుగోడలను బద్దలుకొట్టి భారతీయులందరూ అన్నివిధాలా సమానమైన స్వతంత్ర జాతి అన్న అధునాతన ధర్మాన్ని ఆవిష్కరించిన పవిత్ర గ్రంథం మన రా జ్యాంగం. అది కేవలం ఒక పుస్తకం కాదు. ప్రజల విశ్వాసానికి, పాలనా విలువలకు మన రాజ్యాంగం ప్రతిరూపం. అది మన ఆశల సౌధం. సనాతన ధర్మాన్ని పక్కకునెట్టి, ఈ అధునాతన ధర్మాన్ని రాజ్యాంగసభలో ఏకగ్రీవ అంగీకారం తో ఆమోదించుకొని మనకు మనం కానుకగా ఇచ్చుకున్న చారిత్రక శుభదినం నవంబరు 26. రాజుల వ్యవస్థకు స్వస్తి పలికి రాజ్యాధికారం మారటానికి ప్రజాభీష్టం మేరకు జరిగిన ఎన్నికలే ప్రాతిపదిక అన్న ఒప్పందం చేసుకున్నాం మన రాజ్యాంగం ద్వారా. పార్లమెంట్, అసెంబ్లీలు చేసే చట్టాలు గానీ, ప్రభుత్వాలు తీసుకునే నిర్ణయాలు గానీ రాజ్యాంగానికి కట్టుబడి ఉండాలన్న సిద్ధాంతాన్ని ఏర్పాటు చేసుకున్న రోజు నవంబర్ 26. ప్రజాస్వామ్యబద్ధంగా పరిపాలన సాగాలని, ప్రజలకు జవాబుదారీగా ప్రభుత్వాలు ఉండాలని, ప్రజలు ఎన్నుకున్న చట్టసభలకు పాలకులు సమాధానం చెప్పాలని, చట్టసభల విశ్వాసం ఉన్నంతవరకే పాలకులు అధికారంలో ఉంటారని మనం నవంబర్ 26న ఆమోదించుకున్న రాజ్యాంగంలో సుస్పష్టంగా పొందుపరుచుకున్నాం. కానీ, నేడు జరుగుతున్నదేమిటి? న్యాయవాదులకు బతుకుదెరువుగా రాజ్యాంగం మారింది గానీ, ప్రజల బతుకులను తీర్చిదిద్దే ఆయుధం అన్న సత్యం మరుగున పడింది. రాజకీయ పార్టీల చేతిలో కీలుబొమ్మలా రాజ్యాంగం మారిపోయింది. రాజ్యాంగ వ్యవస్థలు నిర్వీర్యమైపోయాయి. న్యాయస్థానాలు చోద్యం చూస్తున్నాయి గానీ స్పందించవలసిన రీతిలో స్పందించటం లేదన్న అభిప్రాయం ప్రజల్లో నెలకొన్న విషయాన్ని కాదనగలమా? ఇటీవల బిల్లుల విషయంలో కాలయాపన మీద సుప్రీంకోర్టు వెలువరించిన అభిప్రాయం విస్మయం కలిగించేదిగా ఉన్నది. రాష్ట్రపతి కానీ గవర్నర్లు కానీ శాసనసభ ఆమోదంతో తమ వద్దకు వచ్చిన బిల్లులకు అనుమతి ఇచ్చే విషయంలో ఎన్నేండ్లయినా నిర్ణయం తీసుకోకుండా కూర్చోవచ్చని చెప్పేయటం విడ్డూరంగా లేదూ? ఈ తీర్పు రాజకీయ ప్రేరేపణతో చేసే కాలయాపనకు ఆమోదముద్ర వేసినట్టే కదా! సమాజంలో జరుగుతున్న అకృత్యాలను ఎలుగెత్తి చూపాల్సిన ప్రధాన మీడియా సంస్థలు వారి వారి వ్యాపార ప్రయోజనాల కోసం పత్రికా స్వేచ్ఛను పణంగా పెట్టి పాలకుల ముందు మోకరిల్లుతున్న పరిస్థితిని మనం నిత్యం చూస్తున్నాం. పాలకులతో కలిసి రాజ్యాంగస్ఫూర్తిని గాలికి వదిలేశాం. ప్రజాస్వామ్యానికి ఆయువుపట్టు అయిన ఎన్నికల ప్రక్రియ ధన ప్రవాహంతో కలుషితమైపోయింది. గెలుపు గుర్రాలను బరిలోకి దింపే నెపంతో ఎన్నికలను రాజకీయ పార్టీలు కలుషితం చేస్తుంటే, పవిత్రమైన ఓటును అమ్ముకోవటం ద్వారా పౌరులుగా మరింత కలుషితం చేస్తున్నాం. దీన్ని కాదనగలమా? ప్రతిదానికీ, రాజకీయ నేతలను నిందించటం మనకు పరిపాటి అయింది. మన ప్రజాస్వామ్య వ్యవస్థలోకి వచ్చి చేరిన కాలుష్యానికి ప్రజలు కూడా కారణమే అన్న నగ్న సత్యాన్ని విస్మరిస్తూ, పరనిందతో సరిపెట్టుకుంటున్న వైఖరికి ప్రజలు స్వస్తి చెప్పి, రాజ్యాంగం పట్ల మన బాధ్యతను గుర్తించాల్సిన సమయం ఆసన్నమైంది. వాస్తవంగా ఇప్పటికే చాలా ఆలస్యమైంది. కనీసం, ఇప్పుడైనా మేలుకోవాలి. రా జ్యాంగం అనేది హక్కులను కల్పించే పుస్తకం మా త్రమే కాదు, మన ప్రాథమిక బాధ్యతలను గుర్తుచేసే గ్రంథం కూడా. అందుకే రాజ్యాంగం పట్ల సమాజంలో అన్ని వర్గాలవారికి అవగాహన కలగాలి. ఈ అవగాహనతోనే పౌరులుగా మన బాధ్యతలను తెలుసుకోగలం. ఈ అవగాహనతోనే పాలకుల పనితీరును సరిగ్గా అంచనా వేయగలం. అం దుకే ఇది ఒక రోజుతో ముగిసే వేడుకగా మిగిలిపోకుండా నిరంతరం మన మదిలో మెదిలేలా చర్య లు చేపట్టాలి. కేవలం పాఠశాలలే కాకుండా కాలేజీలు విశ్వవిద్యాలయాలు నిర్వహించే అన్ని కోర్సు ల్లో రాజ్యాంగాన్ని ఒక పాఠ్యాంశంగా చేర్చాలి. పాఠశాలల్లో పసి పిల్లల చేత ప్రమాణం చేయించి చేతులు దులుపుకొనే ప్రహసనంగా మార్చకూడదు ఈ సందర్భాన్ని. రాజ్యాంగంలోని ప్రధాన అంశాలైన పీఠిక, ప్రాథమిక హక్కులు, ఆదేశిక సూత్రాలు, ప్రాథమిక బాధ్యతలను పాఠ్యంశాలుగా చేర్చాలి. వీటి మీద ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వాలి ఇంజినీరింగ్, మెడిసిన్, మేనేజిమెంట్ లాంటి ఉన్నత చదువుల్లో కూడా రాజ్యాంగపరమైన అంశాలను బోధించాలి. వారిలో రాజ్యాంగం పట్ల సరైన అవగాహన కల్పించాలి. మన రాజ్యాంగం జాతి మొత్తాన్ని ఒక తాటిమీదికి తీసుకొచ్చే ఐక్యతారాగం కావాలి. దానికి ఆ శక్తి ఉన్నది. కానీ, మనమే గుర్తించలేకపోతున్నాం. మనల్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపించే ఆయుధం మన రాజ్యాంగం అన్న నిజాన్ని నెమరు వేసుకునే సందర్భం కావాలి రాజ్యాంగ దినోత్సవం. అప్పుడే ఈ వేడుకకు ఒక అర్థం, పరమార్థం ఉంటాయి. ఇది ఒక తంతుగా మిగిలిపోకూడదని కోరుకుందాం.

# బలిజలు సేవా కార్యక్రమాలలో భాగస్వామ్యం కావాలి






మనగళం, అవుకు : బలిజలు సేవా కార్యక్రమాలలో భాగస్వామ్యం కావాలని బలిజ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు చింతలపల్లి రామకృష్ణ, కార్యదర్శి కోనేటి వెంకటేశ్వర్లు, ట్రెజరర్ అంచ పెద్ద స్వామి , కాపు సంక్షేమ సేన నంద్యాల జిల్లా అధ్యక్షులు దంతెల రమణ అన్నారు. రాయల అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ రోపా ఆధ్వర్యంలో అవుకు టౌన్ బలిజ విద్యార్థులకు మెరిట్ స్కాలర్షిప్స్ పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్కాలర్షిప్ మీ ఉన్నత చదువులకు తోడ్పాటు అందిస్తుందన్నారు. భవిష్యత్ లో మీరు ఎంచుకున్న రంగంలో ఉన్నత స్థాయికి చేరుకోని, బలిజ కమ్యూనిటీ అభ్యున్నతికి తోడ్పడాలని సూచించారు. ప్రస్తుత అకాడమిక్ ఇయర్ కుగాను 27 మంది అవుకు టౌన్ విద్యార్థులకు ఒక లక్ష ఇరవై వేల రూపాయలు స్కాలర్షిప్ రూపంలో పంపిణీ చేసినట్లు రోపా సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బలిజ సంఘీయులు గాజుల కృష్ణ కుమార్, గుడిపాటి రామ కృష్ణ, కొట్టే మురళి, యూత్ ప్రెసిడెంట్ గుడిపాటి అరవింద్, బనగానపల్లె నియోజక వర్గం అధ్యక్షులు నీలి పుల్లన్న, నాయకులు కోనేటి చంద్ర మోహన్, కోనేటి శ్రీనివాసులు, కసల జయన్న, ఆవుల మద్దిలేటి, ఆవుల రాముడు తదితరులు పాల్గొన్నారు.

# రైతన్న... మీకోసం.నాలుగో రోజు పాల్గొన్న మండల టిడిపి నాయకులు





నందవరం నవంబర్ 26 మనగళం న్యూస్ : నందవరం మండల పరిధిలోని స్థానిక పులిచింత గ్రామంలో ఆంధ్రప్రదేశ్‌లో రైతుల సంక్షేమం, వ్యవసాయాభివృద్ధికి ప్రభుత్వం మరింత దూకుడు పెంచింది. పూలచింత బండే గురుస్వామి టీడీపీ సీనియర్ నాయకులు భాస్కర్ల చంద్రశేఖర్ మండల టిడిపి కన్వీనర్ కాసి%శీ%వాలి సొసైటీ బ్యాంక్ చైర్మన్ గోపాల్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు మరియు ఎమ్మిగనూరు నియోజకవర్గ బి వి జయ నాగేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ నెల 24వ తేదీ నుంచి 29వ తేదీ వరకు 'రైతన్నా.. మీ కోసం' పేరుతో ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టనుంది. ఈ కార్యక్రమంలో భాగంగా రైతుల ఇళ్లకు నేరుగా వెళ్లి ప్రజాప్రతినిధులు, వ్యవసాయ శాఖ అధికారులు 'పంచసూత్రాల' అమలు ద్వారా కలిగే లాభాలను వివరించనున్నారు. రైతులతోపాటు వారి కుటుంబ సభ్యులకు కూడా ఈ విధానాలపై అవగాహన కల్పించేలా చర్యలు తీసుకున్నారు. గురువారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యవసాయం, అనుబంధ శాఖలు, మార్కెటింగ్ అధికారులు, సిబ్బందితో కలిపి సుమారు 10 వేల మందితో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. పంచసూత్రాలు %-% నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వ మద్దతు %-% అమలుపై లోతైన చర్చ జరిగింది. రైతు సేవా కేంద్రాల సిబ్బంది ముందుండి ఈ కార్యక్రమాన్ని సఫలీకృతం చేయాలని సీఎం ఆదేశించారు.

సీఎం మాట్లాడుతూ గత 17 నెలలుగా రైతులు, వ్యవసాయాన్ని ముందుకు తీసుకొచ్చాం. 'అన్నదాతా సుఖీభవ - పీఎం కిసాన్' కింద 46.50 లక్షల మంది రైతులకు రూ.14 వేల చొప్పున జమ చేశాం. బిందు సేద్యం, పొలం పిలుస్తోంది కార్యక్రమాలతోపాటు ఇప్పుడు పంచసూత్రాలతో రైతులకు మరింత మేలు చేకూరుస్తున్నాం. పాడి, పౌల్ట్రీ, గొర్రెల పెంపకం, ఆక్వా, ఉద్యానవన, సెరికల్చర్ రంగాల రైతులకు కూడా ఈ అవగాహన అందాలి. ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించి, భూసార రక్షణతోపాటు ఆరోగ్యాన్ని కాపాడాలి. రైతు బజార్లలో ప్రకృతి ఉత్పత్తులకు ప్రత్యేక స్థానం కల్పించాలి" అని పేర్కొన్నారు. పురుగుమందుల అధిక వినియోగం నష్టాలు, సేంద్రీయ విధానం ద్వారా విదేశీ మార్కెట్లలో డిమాండ్, భూసార పరీక్షలు, సమర్థ నీటి నిర్వహణ, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు వంటి అంశాలను రైతులకు ఇంటింటా వివరించాలని సీఎం ఆదేశించారు. డిసెంబరు 3న రైతు సేవా కేంద్రాల పరిధిలో వర్క్‌షాపులు నిర్వహించి, రైతుల సమస్యలు నేరుగా తెలుసుకునేలా ప్రణాళిక రూపొందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు. సత్తిరెడ్డి. మరియు పూలచింత గ్రామ టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# కోడుమూరు మండలం గోరంట్ల గ్రామంలో రైతన్న మీకోసం కార్యక్రమం

మన గళం కోడుమూరు: కోడుమూరు మండలం గోరంట్ల గ్రామంలో కేడీసీసీ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి ఆదేశాల మేరకు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి ఆదేశాల మేరకు ఈరోజు గోరంట్ల గ్రామంలో రైతన్న మీకోసం కార్యక్రమం లో పాల్గొన్న కోడుమూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి గోరంట్ల సర్పంచ్ బాలకృష్ణ మండల అగ్రికల్చర్ అధికారి రవి ప్రకాష్ గౌడ్ ఇతర రైతులు అందరూ పాల్గొనడం జరిగింది గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం చేపట్టినటువంటి పథకాలను వివరిస్తూ అన్నదాత సుఖీభవ పథకం కింద నిధులు జమైన సందర్భంగా అందరికి తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు



# కోడుమూరు నందు ఘనంగా జరిగిన రాజ్యాంగ దినోత్సవం వేడుకలు





మన గళం కోడుమూరు: కర్నూలు జిల్లా కోడుమూరు పట్టణంలో స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయం నందు సర్పంచ్ భాగ్యరత్న అధ్యక్షతన 76వ రాజ్యాంగ దినోత్సవం వేడుకలు జరుపుకోవడం జరిగింది. ముందుగా సర్పంచ్ భాగ్యరత్న ఆంధ్రయ్య దంపతులు భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాబ్ అంబేద్కర్ గారి చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా, సర్పంచ్ భాగ్య రత్న ఆంధ్రయ్య శానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, భారత దేశానికి స్వాతంత్రం తర్వాత పరిపాలన సౌలభ్యం కోసం రాజ్యాంగం అవసరం వచ్చింది. ప్రపంచంలోనె అతి పెద్ద లిఖిత రాజ్యాంగం మన రాజ్యాంగం అని అన్నారు. 1950 నవంబర్ 26న రాజ్యాంగం అమలులోకి వచ్చిందన్నారు. దీనిని న్యాయ దినోత్సవం అని కూడా అంటరాన్నారు. డ్రాప్టింగ్ కమిటీ చైర్మన్ గా బాబా సాబ్ అంబేద్కర్ గారు ఎంతో కృషి చేశారని %బాజ దీజ బా% అగ్రవర్ణ పేదలకు రాజ్యాధికారం దక్కించి పెట్టిందాన్నారు.తధనంతరం అంపయ్య సర్కిల్ లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూల వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ సురేష్, బిల్ కలెక్టర్ శ్రీనివాసులు, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు

# రీ సర్వే సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

- ఆర్డీఓలు, తహసీల్దార్లు పర్యవేక్షించాలి
- జిల్లా జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్

మనగళం, నంద్యాల : రీ సర్వే సమస్యలు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్ సంబంధిత అధికారులకు సూచించారు. బుధవారం గోస్పాడు మండలం, జిల్లెల్ల గ్రామంలో రీ సర్వే సమస్యలపై జిల్లా జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్ గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ....2023-24 సంవత్సరం జరిగిన రీ సర్వే కార్యక్రమంలో జిల్లెల గ్రామం నందు కొంతమంది రైతులకు జాయింట్ ఎల్ పి ఎం లు పడ్డాయని, భూమి కొలతలలో తేడాలు, ఒకరి భూమి మరొకరికి కేటాయించడం వంటి సమస్యలు వచ్చాయన్నారు. ఈ సమస్యలన్నీ ఆర్డీవోలు తహసీల్దార్లు, సర్వేయర్లు సమన్వయంతో పరిష్కరించాలన్నారు. భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి రీసర్వే పక్కాగా పకడ్బందీగా చేపట్టాలన్నారు. ఇందులో ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తెచ్చి పరిష్కరించుకోవాలన్నారు. భూ వివాదాలను పరిష్కరించడం అన్నది సమగ్ర సర్వే ప్రధాన లక్ష్యాల్లో ఒకటని ఆ దిశగా సమగ్ర సర్వేను నిర్దేశించుకున్న సమయంలోగా తప్పులు లేకుండా పూర్తిచేయడానికి అధికారులు అవసరమైన అన్ని చర్యలూ తీసుకోవాలన్నారు. రీ సర్వే పనులు పక్కాగా చేయకపోతే రెండవ సారి చేయాల్సి వస్తుందని, రీ సర్వేకు సంబంధించిన ప్రతి పని జాగ్రత్తగా పరిశీలించి చేయాలన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ జిల్లెల గ్రామంలోని రైతుల సర్వే సమస్యలను ఒక్కొక్క రైతుతో మాట్లాడి వారి సమస్యలు విని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.మనగళం, నంద్యాల : రీ సర్వే సమస్యలు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్ సంబంధిత అధికారులకు సూచించారు. బుధవారం గోస్పాడు మండలం, జిల్లెల్ల గ్రామంలో రీ సర్వే సమస్యలపై జిల్లా జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్ గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ....2023-24 సంవత్సరం జరిగిన రీ సర్వే కార్యక్రమంలో జిల్లెల




గ్రామం నందు కొంతమంది రైతులకు జాయింట్ ఎల్ పి ఎం లు పడ్డాయని, భూమి కొలతలలో తేడాలు, ఒకరి భూమి మరొకరికి కేటాయించడం వంటి సమస్యలు వచ్చాయన్నారు. ఈ సమస్యలన్నీ ఆర్డీవోలు తహసీల్దార్లు, సర్వేయర్లు సమన్వయంతో పరిష్కరించాలన్నారు. భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి రీసర్వే పక్కాగా పకడ్బందీగా చేపట్టాలన్నారు. ఇందులో ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తెచ్చి పరిష్కరించుకోవాలన్నారు. భూ వివాదాలను పరిష్కరించడం అన్నది సమగ్ర సర్వే ప్రధాన లక్ష్యాల్లో ఒకటని ఆ దిశగా సమగ్ర సర్వేను నిర్దేశించుకున్న సమయంలోగా తప్పులు లేకుండా పూర్తిచేయడానికి అధికారులు అవసరమైన అన్ని చర్యలూ తీసుకోవాలన్నారు. రీ సర్వే పనులు పక్కాగా చేయకపోతే రెండవ సారి చేయాల్సి వస్తుందని, రీ సర్వేకు సంబంధించిన ప్రతి పని జాగ్రత్తగా పరిశీలించి చేయాలన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ జిల్లెల గ్రామంలోని రైతుల సర్వే సమస్యలను ఒక్కొక్క రైతుతో మాట్లాడి వారి సమస్యలు విని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# రాజ్యాంగ పరిరక్షణ.. మనందరి బాధ్యత


- డీఆర్ఓ రాము నాయక్



మనగళం, నంద్యాల: భారత రాజ్యాంగ పరిరక్షణ.. మన అందరి బాధ్యత అని, అందుకు ప్రతి భారతీయుడు తన వంతు కృషి చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి రాము నాయక్ పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు 76వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా జిల్లా రెవెన్యూ అధికారి రాము నాయక్ మాట్లాడుతూ 1949 నవంబర్ 26న ప్రజల అందరి తరపున రాజ్యాంగ సభ భారత రాజ్యాంగాన్ని ఆమోదించిందని, అందువల్లనే నవంబర్ 26 ను దేశ ప్రజలందరూ రాజ్యాంగ దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలిపారు. 1947 ఆగస్టు 15న భారతదేశనికి స్వాతంత్రం వచ్చినప్పుడు రాజ్యాంగాన్ని రచించడానికి బాబాసాహెబ్ అంబేద్కర్ నాయకత్వంలో ప్రపంచంలోని అన్ని రాజ్యాంగాలను క్షుణ్ణంగా చదివి, మన దేశంలోని సాంస్కృతిక, బాషా, తదితర వైవిధ్యాలను దృష్టిలో పెట్టుకొని ప్రపంచంలోనే అత్యుత్తమమైన రాజ్యాంగాన్ని తయారు చేసుకున్నామని తెలిపారు. అలా తయారు చేసుకున్న రాజ్యాంగ ముసాయిదాను 26 నవంబరు 1949న రాజ్యాంగ సభ ఆమోదించిందని తెలిపారు. జనవరి 26, 1950 న భారతదేశం అధికారికంగా గణతంత్ర రాజ్యమైందని, ఆరోజు నుండి భారతదేశ రాజ్యాంగం అమలులోకి వచ్చిందని, నవంబర్ 26, 1949 న భారత రాజ్యాంగాన్ని ఆమోదించిన రోజు అని తెలిపారు. రాజ్యాంగం ఆమోదం పొంది నేటికి 76 సంవత్సరాలు పూర్తయిందని, రాజ్యాంగ దినోత్సవం జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. రాజ్యాంగంలోని పీఠికను ప్రతి ఒక్కరు చదివి అర్థం చేసుకోవాలని, ముఖ్యంగా యువత ప్రజాస్వామ్యంలో పాల్గొనడానికి రాజ్యాంగం తప్పనిసరిగా చదవాలని సూచించారు. అనంతరం.. భారతీయ జీవన గమనాన్ని ప్రతిబింబించే విలువైన సాధనం రాజ్యాంగం అని ఆ గ్రంథాన్ని, న్యాయ చట్టాల పరిరక్షణకు తమ వంతు కృషి చేస్తామని అధికారులు, సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా డీఆర్ఓ తో పాటు కలెక్టరేట్ సిబ్బంది డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.

# ఆదోని ను జిల్లా చేయాలి..!!

- ఆలూరు టీడీపీ ఇంచార్జి వైకుంఠం జ్యోతి.





( ఆలూరు మనగళం ): ఆదోని ను జిల్లా చేయాలంటూ, దీక్షలు చేపట్టిన రాజకీయ పార్టీలకు అతీతంగా, మరియు ప్రజా సంఘాల నాయకులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దీక్షకు మద్దతు తెలిపిన ఆలూరు టిడిపి ఇంచార్జీ వైకుంఠం జ్యోతి. సందర్భంగా జ్యోతి మాట్లాడుతు ఎన్నో ఏళ్ళ నుండి ఆదోని ని జిల్లా చేయాలని ఎంతో మంది నాయకులు, ప్రజాసంఘాలు కృషి చేస్తున్నారు. కాకపోతే మన ఆదోని ను జిల్లా చేయకుండా వేరే జిల్లాలు ఏర్పాటు చేసినందుకు చాలా బాధాకరం అని అన్నారు. గెజిట్ వచ్చేలోపు ప్రభుత్వం సమాలోచన చేసి, వెంటనే ఆదోని ను జిల్లాగా ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా అధ్యక్షులు తిక్కరెడ్డి, మీనాక్షినాయుడు, ప్రజాసంఘాలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థినికి అభినందనలు



మనగళం, దేవనకొండ : మొదటి విడతలోనే వేంకటేశ్వర అగ్రికల్చర్ కాలేజ్, తిరుపతి నందు బీఎస్సీ అగ్రికల్చర్ కోర్స్ అర్హత సాధించిన కప్పట్రాళ్ల గ్రామంలోని పేద విద్యార్థిని మైమూన్ ను ఆ గ్రామ దత్తపుత్రుడు ఐపీఎస్ అధికారి ఆకే రవి కృష్ణ , ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ అధికారుల సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ డి. ప్రవీణ్ గుంటూరులో అభినందించారు. ఆకే రవి కృష్ణ అభ్యర్థన మేరకు తానా బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ పొట్లూరి రవి విద్యార్థిని మైమూన్ ను అన్ని రకాల ఫీజులు చెల్లించి ఇంటర్ చదివించారు. విద్యార్తిని మైమూన్ ఇంటర్ లో కూడా మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించారు. బీఎస్సీ అగ్రికల్చర్ కోర్సు చదవడానికి నాలుగు సంవత్సరాల కు అయ్యే ఖర్చును బొమ్మిడాలా ట్రస్ట్ ద్వారా విద్యార్థినికి సమాకూర్చారు. ఈ సంవత్సరం బొమ్మిడాల ట్రస్ట్ కప్పట్రాళ్ల గ్రామామూలోని 5 మంది విద్యార్థులను ఫీజులను కట్టి చదిస్తున్నారు. ఈ కార్యక్రమములో గ్రామ వాస్తవ్యులు మండల వ్యవసాయ అధికారి ఆర్ అక్బర్ బాషా విద్యార్థిని తల్లి, తదితరులు పాల్గొన్నారు.

# ఆధార్ - పాన్ లింక్‌కు తుది గడువు..




న్యూఢిల్లీ, నవంబరు 26 , మనగళం : ప్రజలకు కేంద్ర ప్రభుత్వం మరోసారి కీలక హెచ్చరిక జారీ చేసింది. ఆధార్ కార్డుతో పాన్ కార్డును లింక్ చేసుకునే గడువును ఈ ఏడాది డిసెంబర్ 31 వరకు మాత్రమే పొడిగించినట్లు తెలిపింది. ఈ లోపు లింక్ ప్రక్రియ పూర్తి చేయని వారి పాన్ కార్డులు అమాన్యంగా మారే అవకాశం ఉందని స్పష్టం చేసింది. పాన్%-%ఆధార్ లింక్ తప్పనిసరి కావడంతోపాటు, ఇప్పటికీ కొందరు ఈ ప్రక్రియను పూర్తి చేయకపోవడం ప్రభుత్వ వర్గాలను ఆందోళనకు గురిచేస్తోంది. ఈ నేపథ్యంలో కొత్త సంవత్సరం నుంచి కఠినంగా వ్యవహరిస్తామని, లింక్ చేయని వారికి సంబంధించి కఠిన చర్యలు తీసుకుంటామని పన్నుల శాఖ పేర్కొంది గడువు లోపు పాన్‌తో ఆధార్ లింక్ చేయకపోతే జీతాల జమ, ఆదాయపన్ను రిటర్నులు, రుణాల ప్రాసెసింగ్, బ్యాంకు లావాదేవీలు, పెట్టుబడులు వంటి కీలక ఆర్థిక కార్యకలాపాలు నిలిచిపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ముఖ్యంగా ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగులకు జీతాల జమలోనూ సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. లింక్ ప్రక్రియను పూర్తి చేసుకోవడానికి సమీప పాన్ సేవా కేంద్రాలను లేదా ఆదాయపన్ను శాఖ అధికారిక వెబ్‌సైట్‌ను వినియోగించాలని సూచించారు. ఇప్పటికే లింక్ చేసుకున్న వారు కూడా ఒకసారి ధృవీకరణ చేసుకోవడం మంచిదని సూచిస్తున్నారు. సందేశం ద్వారా కూడా లింక్ చేసే వీలు ఉంది. మీ ఆధార్ నంబరు, పాన్ నంబరును కలిపి ప్రత్యేకంగా పంపినట్లయితే లింక్ ప్రక్రియ జరుగుతుంది. లింక్ విజయవంతమైతే మీ మొబైల్‌కు సందేశం వస్తుందని పన్నుల శాఖ తెలిపింది. శా-0కాబట్టి ఇంకా ఆధార్%-%పాన్ లింక్ పూర్తి చేయని వారు వెంటనే పూర్తి చేసుకోవాలని, గడువు దాటితే ఆర్థిక లావాదేవీల విషయంలో తీవ్ర ఇబ్బందులు తప్పవని కేంద్రం మరోసారి హెచ్చరిస్తోంది.

# కేంద్ర ప్రభుత్వం వెనక్కి తగ్గి కార్మికుల హక్కులను రక్షించాలి, లేకుంటే దేశవ్యాప్తంగా మహా ఉద్యమాన్ని చేపడతాం ఏఐటీయూసీ

మన గళం కోడుమూరు : కోడుమూరు పట్టణంలో మోటార్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కార్మికులు మంగళవారం నిరసన ధర్నా నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక హక్కులను హరిస్తోందని ఆరోపిస్తూ ఏఐటీయూసీ నేతృత్వంలో ఈ కార్యక్రమం జరిగింది. ఆటో యూనియన్ నాయకుడు మధు అధ్యక్షతన జరిగిన ఈ ధర్నాలో పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఏఐటీయూసీ తాలూకా కార్యదర్శి మధు మాట్లాడుతూ, "కార్మికుల పోరాటాలతో సంపాదించుకున్న 44 చట్టాలను కేంద్ర ప్రభుత్వం నాలుగు కోడ్‌లుగా మార్చి కార్మికులను అణగదొక్కడానికి ప్రయత్నిస్తోంది. దీన్ని దేశవ్యాప్తంగా తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాము అని వారు పేర్కొన్నారు ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం వెనక్కి తగ్గి కార్మికుల హక్కులను రక్షించాలి, లేకుంటే దేశవ్యాప్తంగా మహా ఉద్యమాన్ని చేపడతాం," అని హెచ్చరించారు.

అలాగే రవాణా రంగం ప్రాధాన్యతను ప్రస్తావిస్తూ, "లారీ డ్రైవర్లు లేకపోతే దేశంలో రవాణా వ్యవస్థ దెబ్బతింటుంది. డ్రైవర్ కార్మికులు లేకపోతే వాహనాలు నిలిచిపోతాయి అని ఈ సందర్భంగా వారు తెలియజేశారు అలాగే రైతుల కోసం పత్తి, మొక్కజొన్న తదితర పంటలకు తగిన బీమా అందించాలి" అని ఏఐటీయూసీ నాయకులు డిమాండ్ చేశారు ఇప్పటికైనా ప్రభుత్వం పట్టించుకోకపోతే కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం పోరాటం కొనసాగుతుందని యూనియన్ నేతలు స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకుడు దూల భాస్కర్, ఆటో చిన్న, ఆటో కాజా, ఆటో ఫరూక్, లారీ డ్రైవర్ నాగరాజు, మాధవస్వామి, టిప్పర్ శీను, గౌండ శేఖర్, చేనేత కార్మిక నాయకులు, జే. బాబు, ఆటో కార్మికులు, జీపు కార్మికులు, మోటార్ వర్కర్స్ యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




# ముడి చమురు ధర 2027 నాటికి భారీగా దిగివచ్చే సూచనలు..

న్యూఢిల్లీ, నవంబరు 26 , మనగళం : రాబోయే రెండేళ్లలో ప్రపంచ ముడి చమురు మార్కెట్‌లో సరఫరా గణనీయంగా పెరిగే అవకాశాలు ఉన్నాయని ప్రముఖ ఆర్థిక సంస్థ జే పీ మార్గాన్ తాజాగా అంచనా వేసింది. చమురు ఉత్పత్తి చేసే దేశాల సమాఖ్యతో పాటు ఇతర దేశాలు కూడా ఉత్పత్తిని పెంచేందుకు ముందుకు రావడం వల్ల మార్కెట్‌లో అధిక సరఫరా పరిస్థితి ఏర్పడనుందని సంస్థ పేర్కొంది. ప్రస్తుతం అంతర్జాతీయ మార్కెట్‌లో బ్యారెల్ ముడి చమురు ధర సుమారు అరవ డాలర్ల స్థాయిలో ఉండగా, రాబోయే రోజుల్లో ఇది మరింత పడిపోవచ్చని అంచనా. రెండు వేల ఇరవై ఏడు ఆర్థిక సంవత్సరాంతానికి ముడి చమురు ధర బ్యారెల్‌కు ముప్పై డాలర్ల వరకు తగ్గే అవకాశం ఉందని నివేదిక స్పష్టం చేసింది. ఈ పరిణామం చమురు దిగుమతులపై ఎక్కువగా ఆధారపడే భారతదేశానికి పెద్ద ఊరటనిస్తుందని ఆర్థిక నిపుణులు విశ్లేషిస్తున్నారు. దేశం ఎక్కువగా ముడి చమురును బయట దేశాల నుంచి దిగుమతి చేసుకుంటుండటంతో, ధరలు తగ్గితే దిగుమతి ఖర్చులు తగ్గుతాయి. దాంతో పాటు దేశీయంగా బెన్జిన్, డీజిల్ ధరలు కూడా క్రమంగా దిగివచ్చే అవకాశాలు ఉన్నాయని అంచనా వేస్తున్నారు. ముడి చమురు ధరలు తగ్గడం వల్ల రవాణా వ్యయం తగ్గి, వస్తువుల ధరలపై ఉన్న ఒత్తిడి కూడా కొంత తగ్గే అవకాశం ఉంది. ఫలితంగా జీవన వ్యయం తగ్గి, సామాన్య ప్రజలకు కొంత ఊరట కలుగుతుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. అయితే, అంతర్జాతీయ రాజకీయ, ఆర్థిక పరిణామాలపై ఈ ధరల మార్పులు ఆధారపడతాయని, అందువల్ల ప్రస్తుతం ఇవి అంచనాలే అని వారు స్పష్టం చేస్తున్నారు. మొత్తంగా చూస్తే.. ముడి చమురు ధరలు నిజంగా ముప్పై డాలర్ల స్థాయికి దిగివస్తే, భారత మార్కెట్‌లో బెన్జిన్, డీజిల్ ధరలపై సానుకూల




ప్రభావం పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని విశ్లేషకులు చెబుతున్నారు.

## శ్రీ సాక్షిగణపతిస్వామికి విశేష అభిషేకం



మనగళం శ్రీశైలం : లోక కల్యాణం కోసం దేవస్థానం ఈ రోజు (26.11.2025) ఉదయం సాక్షిగణపతిస్వామి వారికి విశేష అభిషేకాన్ని నిర్వహించింది. కాగా ప్రతి బుధవారం, సంకటహరచవితిరోజులు మరియు పౌర్ణమిరోజులలో శ్రీసాక్షిగణపతి వారికి ఈ విశేషఅభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానంసేవగా (సర్కారిసేవగా)నిర్వహించబడుతున్నాయి. ఈ ఉదయం సాక్షిగణపతిస్వామివారికి పంచామృతాలతోనూ, పలుఫలోదకాలతోనూ, హరిద్రోదకం, గంధోదకం, పుష్పోదకం, కలశోదకం, శుద్ధజలంతో అభిషేకం నిర్వహించబడింది. తరువాత స్వామివారికి విశేషపుష్పార్చన, నివేదన కార్యక్రమాలు జరిపించబడ్డాయి. వైదిక సంప్రదాయాలలో గణపతి అభిషేకానికి ఎంతో ప్రాముఖ్యం ఉంది. ఈ గణపతి అభిషేకం వలన అనుకున్న పనులలో ఆటంకాలు తొలగి విజయం లభిస్తుందని చెప్పబడుతోంది. అలాగే కోరిన కోరికలు నెరవేరుతాయని, ఆయురారోగ్యాలు, సిరిసంపదలు కలుగుతాయని, ముఖ్యంగా విద్యార్థులలో ఆలోచనా శక్తి పెరిగి విద్య బాగా వస్తుందని చెప్పబడుతోంది. కాగా శ్రీశైలక్షేత్ర పరివార ఆలయాలలో సాక్షిగణపతి ఆలయానికి ఎంతో విశిష్టత ఉంది. భక్తులు శ్రీశైల మహాక్షేత్రాన్ని సందర్శించినట్లుగా కైలాసంలో పరమేశ్వరుని వద్ద ఈ స్వామి సాక్ష్యం చెబుతాడని ప్రసిద్ధి. అందుకే ఈ స్వామి సాక్షిగణపతిగా పేరొందాడు. చక్కని నల్లరాతితో మలచబడిన ఈ స్వామి ఒకచేతిలో కలం, మరోచేతిలో పుస్తకాన్ని ధరించి భక్తుల పేర్లను నమోదు చేస్తున్నట్లుగా దర్శనమిస్తాడు.

## సుబ్రహ్మణ్యషష్ఠి పూజలు



మనగళం శ్రీశైలం : సుబ్రహ్మణ్య షష్ఠిని పురస్కరించుకుని ఈ రోజు( 26.11.2025) ఆలయ ప్రాంగణములోని సుబ్రహ్మణ్యస్వామివారికి (కుమారస్వామివారికి) విశేషఅభిషేకం, విశేష అర్చనలు తదితర కార్యక్రమాలు జరిపించబడ్డాయి. అదేవిధంగా శ్రీ సుబ్రహ్మణ్యహోమం కూడా జరిపించబడింది. కాగా లోకకల్యాణం కోసం ప్రతి మంగళవారం, షష్ఠి మరియు కృత్తికా నక్షత్రం రోజులలో సుబ్రహ్మణ్యస్వామివారికి విశేష అభిషేకం నిర్వహించబడుతోంది. సుబ్రహ్మణ్యషష్ఠిని పురస్కరించుకుని ఈ పూజాదికాలతో పాటు హోమం కూడా నిర్వహించబడింది. ఈ పూజాదికాలకు ముందు లోక క్షేమాన్ని కాంక్షిస్తూ అర్చక స్వాములు సంకల్పాన్ని పఠించారు. దేశం శాంతి, సౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రకృతి వైపరిత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, పాడి సమృద్ధిగా ఉండాలని, జనులకు ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాల మరణాలు రాకుండా ఉండాలని, దేశంలో అగ్నిప్రమాదాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, అన్ని సామాజిక వర్గాల ప్రజలు సుఖశాంతులతో ఉండాలని ఈ సంకల్పంలో పేర్కొనబడింది. సంకల్పం తరువాత పూజాదికాలు నిర్విఘ్నంగా జరిగేందుకు మహాగణపతిపూజ జరిపించబడింది. తరువాత సుబ్రహ్మణ్యస్వామివారికి శాస్త్రోక్తంగా అభిషేకం జరిపించబడింది. అనంతరం స్వామివారికి విశేష అలంకరణ, పూజాదికాలు జరిపించబడ్డాయి. తరువాత సుబ్రహ్మణ్యహోమం జరిపించబడింది. కాగా శ్రీ వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామివారి ఆరాధన వలన సంతానం లేనివారికి సత్సంతానం కలుగుతుంది. అదేవిధంగా వివాహం కానివారికి వివాహయోగం సిద్ధిస్తుంది. గ్రహదోషాలు ముఖ్యంగా రాహు,కేతు, కుజ దోషాలు మరియు సర్పదోషాలు నివారించబడుతాయి. ఋణబాధలు తీరి, శత్రుబాధలు తొలగిపోతాయి. న్యాయవివాదాలలో విజయం లభిస్తుంది. అనారోగ్యం తొలగి ఆరోగ్యం చేకూరి కోరికలు నెరవేరుతాయని పురాణాలు చెబుతున్నాయి. ఈ కార్యక్రమములో కార్యనిర్వహణాధికారి శ్రీ ఎం. శ్రీనివాసరావు, అర్చకస్వాములు, వేదపండితులు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

## షేర్ మార్కెట్లో ఎస్బీఐ మెగా జంప్..

హైదరాబాద్, నవంబర్ 26, మనగళం : దేశంలోనే అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంక్‌గా గుర్తింపు పొందిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బీఐ) షేర్ మార్కెట్లో సరికొత్త చరిత్ర సృష్టించింది. మంగళవారం జరిగిన ట్రేడింగ్‌లో ఎస్బీఐ స్టాక్ ధర దాదాపు 3 శాతం పెరిగి, తొలిసారి ఆల్‌టైమ్ హై అయిన రూ.999కి చేరింది. మార్కెట్ ముగిసేలోపు ఈ ధర రూ.1000 మార్కును కూడా దాటే అవకాశముందని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు. ఇటీవల బ్యాంక్ ఛైర్మన్ చల్లా శ్రీనివాసులు శెట్టి చేసిన కీలక ప్రకటన ఈ పెరుగుదలకు బలమైంది. ఎస్బీఐ మొత్తం బిజినెస్ విలువ రూ.100 లక్షల కోట్లను అధిగమించిందని ఆయన ప్రకటించారు. డిపాజిట్లు, అడ్వాన్సులు, కార్పొరేట్ లెండింగ్, రిటైల్ లోన్లలో వచ్చిన స్థిరమైన వృద్ధి బ్యాంక్ పనితీరుకు బలాన్ని చేకూర్చిందని తెలిపారు. ఎస్బీఐ ఆర్థిక ఫలితాలు చూస్తే, నెట్ ఇంట్రెస్ట్ ఇన్‌కమ్, ప్రాఫిట్ అటర్ ట్యాక్స్, ఆస్తుల నాణ్యతలో స్పష్టమైన మెరుగుదల కనిపిస్తోంది. ఎన్‌పీఏలు నియంత్రణలో ఉండటం, డిజిటల్ బ్యాంకింగ్ సేవల విస్తరణ, కొత్త కస్టమర్ల చేరిక ఇవన్నీ ఇన్వెస్టర్ల నమ్మకాన్ని మరింత పెంచాయి. దాంతో పాటు ప్రభుత్వ రంగ బ్యాంకులపై మార్కెట్లో పాజిటివ్ సెంటిమెంట్ కొనసాగుతుండటం కూడా ఎస్బీఐ షేర్ ధర పరుగులకు కారణమవుతోంది. మార్కెట్ విశ్లేషకుల మాటల్లో, "ఎస్బీఐ ఫైనాన్షియల్ ఫండమెంటల్స్ చాలా బలంగా ఉన్నాయి. దీర్ఘకాలంలో కూడా బ్యాంక్‌కు మంచి వృద్ధి అవకాశాలు ఉన్నాయి. అయితే ఇన్వెస్టర్లు ఆకర్షణకు లోనై తొందరపాటు నిర్ణయాలు తీసుకోకుండా, రిస్క్-రివార్డ్‌ను అంచనా వేసుకుని ముందుకు వెళ్లడం మంచిదే" అని సూచిస్తున్నారు. ఇలా ఎస్బీఐ స్టాక్ కొత్త గరిష్ఠాన్ని తాకడం ద్వారా బ్యాంకింగ్ రంగంలో తన ఆధిపత్యాన్ని మరోసారి నిరూపించుకుంది. షేర్ మార్కెట్‌లో ఈ రోజు ఎస్బీఐ పేరు మళ్లీ హాట్ టాపిక్‌గా మారింది.

## ఆలయప్రాంగణములోని వీరభద్రస్వామికి విశేష పూజలు




మనగళం శ్రీశైలం : లోకకల్యాణం కోసం దేవస్థానం ఈ రోజు (26.11.2025) సాయంకాలం ఆలయ ప్రాంగణం లోని వీరభద్రస్వామివారికి (జ్వాలా వీరభద్రస్వామివారికి) విశేషపూజలను నిర్వహిస్తోంది. ఆలయప్రాంగణంలో మల్లికార్జునస్వామివారి ఆలయానికి ఉత్తరభాగంలో మల్లికాగుండానికి ప్రక్కనే ఉన్న వీర భద్రస్వామి జ్వాలా మకుటంతో పదిచేతులతో విశిష్టరూపంలో దర్శనమిస్తాడు.శిల్పశాస్త్ర పరిభాషలో ఈ స్వామికి అఘోరవీరభద్రమూర్తి అని పేరు కూడా ఉంది. స్వామివారికి ప్రక్కనే దక్షప్రజాపతి కనిపిస్తాడు. ఈ స్వామిని పరివార ఆలయాలలో భాగంగా ప్రతినిత్యం పూజించడం జరుగుతోంది. కాగా ప్రతి బుధవారం ప్రదోషకాలంలో విశేషఅభిషేకం కార్యక్రమం దేవస్థానం నిర్వహిస్తోంది. ఈ పూజవలన లోకశాంతి, దుర్భిక్షనివారణ, భక్తుల అనుకున్న కోరికలు నెరవేరుతాయి. ముఖ్యంగా క్షేత్ర అభివృద్ధి జరుగుతుంది. కాగా ఈ పూజలలో ముందుగా కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహా గణపతి పూజను నిర్వహించబడుతుంది. తరువాత వీరభద్రస్వామికి పంచామృతాలతోనూ, పలురకాల ఫలోదకాలతోనూ, గంధోదకం, భస్మోదకం, పుష్పోదకం, బిల్వోదకం, హరిద్రోదకంతోనూ మరియు మల్లికా గుండంలోని శుద్ధజలంతో విశేష అభిషేకం నిర్వహించడం జరుగుతుంది. ఈ అభిషేకాల తరువాత విశేషంగా స్వామివారికి పుష్పార్చనను జరిపించబడుతుంది.

## జివిఆర్ ఉన్నత పాఠశాల ఘనంగా జరిగిన భారతదేశ రాజ్యాంగ దినోత్సవం వేడుకలు



మన గళం కోడుమూరు: కర్నూలు జిల్లా కోడుమూరు పట్టణంలో స్థానిక ప్రభుత్వ జివిఆర్ ఉన్నత పాఠశాల, కోడుమూరు నందు రాజ్యాంగ దినోత్సవం ను పురస్కరించుకొని , విద్యార్థులకు వ్యాసరచన పోటీలు , వక్తృత్వ పోటీలు, చిత్రలేఖన పోటీలు మరియు క్విజ్ పోటీలు నిర్వహించడం జరిగింది. పాఠశాల యందు మాక్ అసెంబ్లీ సమావేశాల ను విద్యార్థులకు %×ఖీ% ప్యానల్ ద్వారా,చూపించడం జరిగింది. పాఠశాలలో రాజ్యాంగ దినోత్సవం ప్రవేశిక పీఠిక ,యొక్క ప్రాధాన్యతను మరియు రాజ్యాంగం యొక్క ప్రాధాన్యతను ప్రధానోపాధ్యాయుడు జే.రామ చంద్రుడు, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు తిరుమల రెడ్డి జరీనా బేగం, ప్రసన్న జ్యోతి, గణిత ఉపాధ్యాయులు ఉస్మాన్ సాహెబ్, తెలుగు ఉపాధ్యాయులు,నవినే పాటి, జీవశాస్త్రం ఉపాధ్యాయురాలు, రాజరాజేశ్వరి రాజ్యాంగ దినోత్సవం గురించి విద్యార్థులకు వివరించారు ఇందులో భాగంగా వివిధ పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు ఈ కార్యక్రమంలో, కృష్ణమూర్తి, ఆదామ్ షఫీ, అనిత కుమారి, షా హిదా, విజయలక్ష్మి, కృష్ణ మోహన్, కుమార్ నాయుడు, వ్యాయామ ఉపాధ్యాయులు సురేంద్ర నాయుడు, కిషోర్ , సలోమి, శిల్ప, లక్ష్మీదేవి, మోహినీ లత, అరుణ, ఎల్లారెడ్డి, ఎల్లయ్య, శ్రీనివాస రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# శ్రీశైలం లో ప్లాస్టిక్ నిషేధంపై సమీక్షా







మనగళం శ్రీశైలం : శ్రీశైల మహాక్షేత్రంలో ప్లాస్టిక్ వినియోగ నిషేధాన్ని మరింత పగడ్బందీగా అమలు చేయాలని కార్యనిర్వహణాధికారి ఎం.శ్రీనివాసరావు, అధికారులు ఆదేశించారు. పర్యావరణ పరిరక్షణకు ప్లాస్టిక్ నిషేధం ఎంతో ముఖ్యమైన అంశం అన్నారు. ఈ రోజు (25.11.2025) సాయంకాలం కార్యనిర్వహణాధికారి సంబంధిత అధికారులతో ప్లాస్టిక్ నిషేధం పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇంకా వారు మాట్లాడుతూ శ్రీశైల మహాక్షేత్రంలోని దుకాణాలలో ప్లాస్టిక్ సీసాలు, ప్లాస్టిక్ కవర్లు మొదలైన వాటి నిషేధానికి కఠినమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. అదేవిధంగా పారిశుద్ధ్య చర్యలలో భాగంగా దుకాణాదారులు తప్పని సరిగా చెత్త కుండీలను (డస్ట్ బిన్ లను) ఏర్పాటు చేసే విధంగా తగు అవగాహన కల్పించాలన్నారు. చెత్తాచెదారాలను చెత్త కుండీలలో వేసే విధంగా తగు చర్యలు చేపట్టాలన్నారు. అదేవిధంగా అన్నీ హోటళ్లలో కూడా ప్లాస్టిక్ సీసాలు, ప్లాస్టిక్ కప్పులు మొదలైన వాటిని వినియోగించ కుండా మరిన్ని చర్యలు చేపట్టాలన్నారు. ప్లాస్టిక్ కవర్లకు బదులు కాగితం కవర్లు వినియోగించే విధంగా అవగాహన కల్పించాలన్నారు. అదేవిధంగా ప్లాస్టిక్ సీసాలకు బదులుగా గాజు, స్టీలు , రాగి, సీసాలను వినియోగించాలన్నారు. ప్లాస్టిక్ నిషేధాన్ని పగడ్బ%శీ%దీగా అమలు చేసేందుకు దేవస్థాన రెవెన్యూ మరియు భద్రతా విభాగాల వారు విస్తృత తనిఖీలు చేపట్టాలన్నారు. టోల్ గేట్ వద్ద కూడా వాహనాలను తనిఖీ చేయాలన్నారు. స్థానికులందరు కూడా తడి చెత్త, పొడి చెత్తలను వేరువేరు కుండీలలో వేసేవిధంగా అవగాహన కల్పించాలని పారిశుద్ధ్య విభాగాన్ని ఆదేశించారు. ఈ సమావేశంలో దేవస్థాన పారిశుద్ధ్య, ఇంజనీరింగ్ రెవెన్యూ వారు, అన్నప్రసాద వితరణ విభాగాల వారు పాల్గొన్నారు.

## శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి హుండీ లెక్కింపు





మనగళం శ్రీశైలం : ఈ రోజు(25.11.2025)న జరిగిన కార్తికమాస హుండీల లెక్కింపు ద్వారా దేవస్థానానికి మొత్తం రూ. 7,27,26,400 / - నగదు రాబడిగా లభించింది. కార్తీకమాసంలో ఇంత అధికమొత్తంలో హుండీ రాబడిగా లభించడం ఇదే మొదటిసారి కావడం విశేషం.కాగా ఈ హుండీల రాబడిని భక్తులు గత 33 రోజులలో (23.10.2025 నుండి 24.11.2025 వరకు) సమర్పించడం జరిగింది. కాగా గత సంవత్సర కార్తీకమాసంలో రూ. 5,96,92,376/-లు రాబడిగా లభించడం జరిగింది. గత సంవతర్సరం కార్తీకామసంకంటే ఈ సంవత్సరం కార్తీకమాసంలో రూ.1,30,34,024లు అధిక రాబడిగా లభించడం విశేషం. అలాగే ఈ హుండీలో 117 గ్రాముల 800 మిల్లీగ్రాముల బంగారు, 7కేజీ 230 గ్రాముల వెండి లభించాయి. అదేవిధంగా 646 - యుఎస్‌ఏ డాలర్లు, 120 - యు.ఏ.ఈ దిర్హామ్స్, 85 - సౌదిరియాల్స్, 136- కత్తార్ రియాల్స్, 30 - సింగపూర్ డాలర్లు, 85- ఇంగ్లాడ్ పౌండ్స్ 200 - ఓమన్ బైంసా, 25 - ఆస్ట్రేలియా డాలర్లు మొదలైన విదేశీ కరెన్సీ కూడా ఈ హుండీల లెక్కింపులో లభించాయి.పటిష్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య సీసీ కెమెరాల నిఘాతో ఈ లెక్కింపును చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమములో కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు, డిప్యూటీ కార్యనిర్వహణాధికారి ఆర్. రమణమ్మ, పలు విభాగాల యూనిట్ అధికారులు, పర్యవేక్షకులు, సిబ్బంది, శివసేవకులు మరియు దేవదాయ శాఖ ఇన్ స్పెక్టర్ హరిచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఫ్యామిలీ రెస్టారెంట్ ను ప్రారంభించిన గుమ్మనూరు సోదరులు.





( ఆలూరు మనగళం ): గుంతకల్ పట్టణానికి చెందిన కళ్యాణ్ బాబు ప్రత్యేక ఆహ్వానం మేరకు, ముఖ్య అధితులుగా హాజరైన గుమ్మనూరు శ్రీనివాసులు మరియు గుమ్మనూరు నారాయణ. గుంతకల్ పట్టణంలో హనుమాన్ సర్కిల్, కోనకొండ్ల రోడ్డు నందు నూతనంగా ఏర్పాటు చేసిన కళ్యాణ్ ఫ్యామిలీ దాబా రెస్టారెంట్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన గుమ్మనూరు శ్రీనివాసులు మరియు గుమ్మనూరు నారాయణ. ఈ ప్రారంభోత్సవంలో గుంతకల్ కూటమి నాయకులు మరియు గుమ్మనూరు నారాయణ, అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చరిత్రలో మరో ముద్ర..




గువాహతి, నవంబర్ 26, మనగళం: సొంత గడ్డపై భారత జట్టు మరోసారి ఘోరంగా తడబడింది. రెండు పరీక్షల సిరీస్‌లో దక్షిణాఫ్రికా జట్టు 2%-%0తో సంపూర్ణ గెలుపు సాధించింది. కోల్‌కతా మైదానంలో జరిగిన తొలి పరీక్షలో 30 పరుగుల తేడాతో విజయం సాధించిన ప్రోటీస్ జట్టు.. గువాహతిలో జరిగిన రెండో పరీక్షలో ఏకంగా 408 పరుగుల తేడాతో భారత్‌ను పరాజయం పాలుచేసింది. ఇది స్వదేశంలో భారత్ ఎదుర్కొన్న అతిపెద్ద ఓటమిగా నమోదవడంతో పాటు.. దక్షిణాఫ్రికాకు చారిత్రక ఘనతగా నిలిచింది. ఇంతకు ముందు 2000 సంవత్సరంలో భారత్ గడ్డపై వచ్చినప్పుడు కూడా దక్షిణాఫ్రికా రెండు పరీక్షల సిరీస్‌ను క్లీన్‌స్వీప్ చేసింది. ఇప్పుడు 25 సంవత్సరాల తర్వాత మళ్లీ అదే ఘనతను సాధించి.. స్వదేశంలో భారత్‌ను రెండుసార్లు సిరీస్‌ల్లో పూర్తిగా ఓడించిన తొలి జట్టుగా ప్రపంచ క్రికెట్ చరిత్రలో ప్రత్యేక స్థానం దక్కించుకుంది.

భారత్%-%దక్షిణాఫ్రికా మధ్య 1992%-%93 సీజన్‌లో ప్రారంభమైన పరీక్షల పోరాటం నుంచి ఇప్పటివరకు రెండు జట్లు మొత్తం పదిహేడు ద్వైపాక్షిక సిరీస్‌లు ఆడాయి. వాటిలో భారత్ కేవలం నాలుగు మాత్రమే గెలుచుకోగా, దక్షిణాఫ్రికా తొమ్మిది సార్లు విజయం సాధించింది. మిగిలిన నాలుగు సిరీస్‌లు డ్రాగా ముగిశాయి. ముఖ్యంగా దక్షిణాఫ్రికా గడ్డపై భారత జట్టుకు ఎప్పటినుంచో కష్టాలు తప్పడం లేదు. అయితే ఈ సిరీస్‌కు ముందువరకు భారత్ తన స్వదేశంలో ప్రోటీస్‌పై బలంగా కనిపించేది. ఇప్పటివరకు ఎనిమిది సిరీస్‌లు ఆడిన భారత్ స్వదేశంలో నాలుగు గెలిచి, రెండు డ్రాగా ముగించగా, రెండు సార్లు మాత్రమే ఓడింది. అందులో ఇప్పుడు 2025 సిరీస్ మరో చీకటి అధ్యాయంగా మారింది. ఒకప్పుడు స్వదేశంలో అజేయంగా కనిపించిన భారత జట్టు ఆధిపత్యం ఇప్పుడు గణనీయంగా తగ్గుతున్నట్లు ఈ ఫలితాలు స్పష్టంగా చూపిస్తున్నాయి. బ్యాటింగ్, బౌలింగ్ రెండింట్లోనూ స్థిరత్వం కోల్పోవడం, కీలక సమయంలో పోరాట స్ఫూర్తి తగ్గడం జట్టును దెబ్బతీస్తున్నాయి. మరోవైపు దక్షిణాఫ్రికా మాత్రం పటిష్టమైన వ్యూహంతో, క్రమశిక్షణతో ఆడి భారత జట్టును అన్ని విభాగాల్లోనూ మట్టికరిపించింది. దీంతో స్వదేశంలోనే భారత్‌పై రెండుసార్లు సిరీస్‌ను పూర్తిగా గెలిచిన అరుదైన జట్టుగా దక్షిణాఫ్రికా ఘనత సాధించి, క్రికెట్ చరిత్రలో తన పేరును బలంగా లిఖించుకుంది.

## మళ్లీ వరల్డ్ నంబర్ వన్ బ్యాట్స్‌మన్‌గా రోహిత్ శర్మ




న్యూఢిల్లీ, నవంబర్ 26,మనగళం : అంతర్జాతీయ క్రికెట్ మండలి వన్డే బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో భారత మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ మరోసారి అగ్రస్థానాన్ని కైవసం చేసుకున్నాడు. న్యూజిలాండ్ బ్యాట్స్‌మన్ రాడిల్ మిచెల్‌ను అధిగమించి ప్రపంచ నంబర్ వన్ బ్యాట్స్‌మన్‌గా నిలిచిన రోహిత్, తన స్థిరమైన ఫామ్‌కు మరోసారి గట్టి ముద్ర వేశాడు. ఇటీవల జరిగిన కీలక మ్యాచ్‌ల్లో మిచెల్ రేటింగ్ పాయింట్లు తగ్గడంతో అతని స్థానం దిగజారగా, అదే సమయంలో రోహిత్ పాయింట్లు మెరుగుపడడంతో అతడు మళ్లీ అగ్రహారం దక్కించుకున్నాడు.

దక్షిణాఫ్రికాతో ప్రారంభమయ్యే వన్డే సిరీస్ ముందు రోహిత్‌కు ఈ గౌరవం దక్కడం భారత అభిమానులకు మరింత ఉత్సాహాన్నిస్తోంది. టీమిండియాకు ఇది ఒక శుభసూచకంగా భావిస్తున్నారు. తాజా ర్యాంకుల్లో కెప్టెన్ శుభ్‌మన్ గిల్ నాలుగో స్థానంలో, విరాట్ కోహ్లీ ఐదో స్థానంలో కొనసాగుతుండగా, శ్రేయాస్ అయ్యర్ ఒక స్థానం దిగజారిపోవడంతో తొమ్మిదో స్థానానికి చేరుకున్నాడు.

న్యూజిలాండ్ ఆటగాళ్ల విషయానికి వస్తే రాడిల్ మిచెల్ అగ్రస్థానం కోల్పోయినప్పటికీ, ఆ జట్టులోని మరికొందరు ఆటగాళ్లు మెరుగైన ప్రదర్శనతో ర్యాంకుల్లో పైకి వచ్చారు. రచిన్ రవీంద్ర ఒక స్థానం మెరుగుపరుచుకుని పన్నెండో స్థానానికి చేరుకోగా, డెవాన్ కాన్వే ఏకంగా పదకొండు స్థానాలు ఎగబాకి ముప్పై ఒకటో స్థానంలో నిలిచాడు. వెస్టిండీస్ కెప్టెన్ షాయ్ హోప్ తన అజేయ సెంచరీతో టాప్ టెన్‌లోకి దూసుకొచ్చి ఎనిమిదో స్థానంలో నిలవడం విశేషం. బౌలర్ల ర్యాంకింగ్స్‌లో న్యూజిలాండ్ స్పిన్నర్ మిచెల్ శాంట్నర్ ఆరో స్థానానికి చేరుకోగా, ఫాస్ట్ బౌలర్ మాట్ హెన్రీ పదో స్థానంలో నిలిచాడు. టెస్టు బౌలర్ల జాబితాలో ఆస్ట్రేలియా స్పీడ్‌స్టార్ మిచెల్ స్టార్క్ ఐదో స్థానానికి ఎగబాకాడు. ఆల్‌రౌండర్ల విభాగంలో రవీంద్ర జడేజా అగ్రస్థానాన్ని నిలుపుకోగా, ఇంగ్లండ్ ఆటగాడు బెన్ స్టోక్స్ రెండో స్థానానికి చేరుకున్నాడు. ఇక మరో విశేషంగా జింబాబ్వే స్టార్ సికందర్ రజా, అంతర్జాతీయ టీ20 ఆల్‌రౌండర్ ర్యాంకింగ్స్‌లో తొలిసారి నంబర్ వన్ స్థానం సాధించి చరిత్ర సృష్టించాడు. ట్రై సిరీస్‌లో అతని ఆల్‌రౌండ్ ప్రదర్శన దీనికి కారణమైంది.

# సమిష్టిగా రాణించలేకే పరాభవం: పంత్



గువాహతి, నవంబర్ 26, మనగళం : సొంతగడ్డపై భారత్ టెస్టు సిరీస్‌ను కోల్పోయిన నేపథ్యంలో తాత్కాలిక కెప్టెన్ రిషభ్ పంత్ స్పందించాడు. గువాహతి వేదికగా జరిగిన రెండో టెస్టులో దక్షిణాఫ్రికా 408 పరుగుల భారీ తేడాతో విజయం సాధించడంతో భారత్ సిరీస్‌ను 0-2తో వదులుకుంది. పెట్టిన లక్ష్యాన్ని చేధించడంలో విఫలమైన జట్టు ప్రదర్శనపై పంత్ స్పందిస్తూ.. సమిష్టిగా రాణించలేకపోవడమే ఓటమికి కారణమని తెలిపాడు. మ్యాచ్ అనంతరం మాట్లాడిన పంత్.. ఈ ఫలితం తమకు తీవ్ర నిరాశను కలిగించిందన్నాడు. ఆటలో భాగస్వామ్యాలు కుదరకపోవడం, కీలక సమయంలో వికెట్లు కోల్పోవడం భారత్ అవకాశాలను దెబ్బతీసిందని పేర్కొన్నాడు. గెలవాలంటే కేవలం వ్యక్తిగత ప్రదర్శనలతో సరిపోదని, బ్యాటింగ్‌లోనూ బౌలింగ్‌లోనూ సమిష్టి కృషి అవసరమని స్పష్టం చేశాడు. అలాంటి సమన్వయం తమ జట్టులో కనిపించలేదని స్వయంగా అంగీకరించాడు సిరీస్ మొత్తం మీద దక్షిణాఫ్రికా జట్టు స్పష్టమైన వ్యూహంతో ముందుకెళ్లిందని, వారిని అభినందించాల్సిందేనని పంత్ తెలిపాడు. ఈ ఓటమి నుంచి పాఠాలు నేర్చుకుని భవిష్యత్తులో మెరుగ్గా తిరిగి వచ్చే ప్రయత్నం చేస్తామని కూడా ఆయన వెల్లడించాడు. బ్యాటింగ్‌లో భాగస్వామ్యాల లోపం, బౌలింగ్‌లో ఒత్తిడి సృష్టించలేకపోవడం ప్రధాన బలహీనతలుగా పేర్కొన్నాడు. ఇక కోల్‌కతాలో తొలి టెస్టులో 30 పరుగుల తేడాతో, గువాహటిలో ఏకంగా 408 పరుగుల తేడాతో ఓడిన భారత్.. 25 ఏళ్ల తర్వాత తొలిసారి దక్షిణాఫ్రికా చేతిలో సిరీస్‌లో పూర్తిగా వెనుకబడింది. ఈ ఓటమి భారత టెస్టు జట్టుకు గట్టి హెచ్చరికగా మారిందన్న అభిప్రాయం క్రికెట్ వర్గాల్లో వినిపిస్తోంది.

## బాస్కెట్‌బాల్ కోర్టులో ప్రాక్టీస్ చేస్తూ 16 ఏళ్ల జాతీయ క్రీడాకారుడు దుర్మరణం

రోహ్‌తక్ (హర్యానా), నవంబర్ 26, మనగళం :హర్యానా రాష్ట్రంలోని రోహ్‌తక్ జిల్లాలో చోటుచేసుకున్న హృదయవిదారక ఘటన దేశవ్యాప్తంగా విషాదాన్ని కలిగించింది. ఇటీవలే జాతీయ బాస్కెట్‌బాల్ జట్టుకు ఎంపికైన 16 ఏళ్ల హార్దిక్ అనే యువ క్రీడాకారుడు స్థానిక లఖన్ మజ్రా ప్రాంతంలోని బాస్కెట్‌బాల్ కోర్టులో ఒంటరిగా సాధన చేస్తుండగా ఘోర ప్రమాదానికి గురై ప్రాణాలు కోల్పోయాడు. సీసీ కెమెరాల్లో నమోదైన దృశ్యాల ప్రకారం, హార్దిక్ త్రీ పాయింట్ లైన్ నుంచి బాస్కెట్ వైపు వేగంగా పరుగెత్తి రింగ్‌ను తాకి వెనక్కి వచ్చాడు. రెండోసారి మళ్లీ అలాగే దూసుకెళ్లి రింగ్‌ను పట్టుకున్న క్షణంలో ఒక్కసారిగా బాస్కెట్‌బాల్ పోల్ విరిగి అతని ఛాతీ మీద పడిపోయింది. తీవ్ర గాయాలతో కుప్పకూలిపోయిన హార్దిక్‌ను చూసి అక్కడున్న స్నేహితులు వెంటనే పోల్‌ను ఎత్తి కాపాడేందుకు ప్రయత్నించారు. వెంటనే అతన్ని సమీప ఆసుపత్రికి తరలించినప్పటికీ, అధిక రక్తస్రావం కారణంగా చికిత్స ఫలించక అతను ప్రాణాలు విడిచాడు.

## దక్షిణాఫ్రికాపై ఘోర ఓటమి..




గువాహతి, నవంబర్ 26 , మనగళం: సొంత గడ్డపై దక్షిణాఫ్రికా చేతిలో టెస్టు సిరీస్‌ను 0%-%2తో కోల్పోయిన భారత జట్టుకు ఇది కేవలం ఓటమితోనే ఆగిపోలేదు. ప్రపంచ టెస్ట్ చాంపియన్‌షిప్ పాయింట్ల పట్టికలోనూ పెద్ద దెబ్బ తగిలింది. ఈ పరాజయం తర్వాత టీమిండియా ఐదో స్థానానికి పడిపోయింది. పాకిస్తాన్ కంటే కూడా కిందకు జారిపోయి వాక్ ఫైనల్ అవకాశాలను మరింత సంక్లిష్టం చేసుకుంది. గౌహతిలో జరిగిన రెండో టెస్టులో బావుమా నేతృత్వంలోని దక్షిణాఫ్రికా.. భారత్ ముందు 549 పరుగుల భారీ లక్ష్యాన్ని ఉంచింది. రెండో ఇన్నింగ్స్‌లో భారత జట్టును కేవలం 140 పరుగులకే కట్టడి చేసి 408 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. ఇది స్వదేశంలో టెస్టుల్లో భారత్ ఎదుర్కొన్న అతిపెద్ద ఓటమిగా చరిత్రలోకి చేరింది. ఇంతకుముందు 2004లో నాగ్‌పూర్‌లో ఆస్ట్రేలియా చేతిలో 342 పరుగుల తేడాతో ఓడిన రికార్డును ఇది అధిగమించింది.

ఈ ఓటమితో భారత్ న్యూజిలాండ్ చేతిలో 2024లో వైట్‌వాష్ అయిన వెంటనే మరోసారి స్వదేశంలోనే క్లీన్ స్వీప్‌కు గురైంది. 13 నెలల వ్యవధిలో రెండోసారి భారత్ తన గడ్డపైనే సిరీస్‌ను పూర్తిగా కోల్పోయింది. దీని ప్రభావం డబ్ల్యూటీసీ పాయింట్ల పట్టికపై తీవ్రంగా పడింది. ప్రస్తుతం వరల్డ్ టెస్ట్ చాంపియన్‌షిప్ పట్టికలో ఆస్ట్రేలియా అగ్రస్థానంలో నిలిచింది. నాలుగు టెస్టులు ఆడి నాలుగింటిలో విజయం సాధించి 48 పాయింట్లతో 100 శాతం పాయింట్ల రేటుతో కొనసాగుతోంది. దక్షిణాఫ్రికా నాలుగు టెస్టుల్లో మూడు గెలిచి, ఒకటి ఓడి 36 పాయింట్లు, 75 శాతం పాయింట్లతో రెండో స్థానంలో ఉంది. శ్రీలంక మూడో స్థానంలో కొనసాగుతోంది. పాకిస్తాన్ రెండు మ్యాచులు ఆడి ఒకటి గెలిచి, ఒకటి ఓడి 12 పాయింట్లు, 50 శాతం పాయింట్లతో నాలుగో స్థానానికి చేరుకుంది. భారత్ తొమ్మిది టెస్టుల్లో నాలుగు గెలిచి, నాలుగు ఓడి, ఒకటి డ్రాగా ముగించడంతో 52 పాయింట్లు మాత్రమే సాధించింది. కానీ పాయింట్ల శాతం 48.15కి పడిపోవడంతో ఐదో స్థానానికి దిగజారింది. డబ్ల్యూటీసీ ఫైనల్‌కు తొలి రెండు స్థానాల్లో ఉన్న జట్లు మాత్రమే అర్హత సాధిస్తాయి. ఈ నేపథ్యంలో భారత జట్టుకు స్వదేశంలో వచ్చిన ఈ వైట్‌వాష్.. ఫైనల్ ఆశలపై తీవ్ర ప్రభావం చూపుతోంది. మిగతా మ్యాచ్‌ల్లో అసాధారణ ప్రదర్శన చేయాల్సిన ఒత్తిడిలో ఇప్పుడు టీమిండియా నిలిచింది.

## బీసీసీఐ నిర్ణయమే నా ముందున్న దారి..




గువాహటి, నవంబర్ 26,మనగళం ,: దక్షిణాఫ్రికాతో జరిగిన రెండు టెస్టుల సిరీస్‌లో భారత్ పరాజయం తరువాత జట్టు హెడ్ కోచ్ గౌతం గంభీర్‌పై విమర్శలు వెల్లువెత్తుతున్న వేళ ఆయన స్పందించారు. తన భవిష్యత్తును నిర్ణయించేది బీసీసీఐ మాత్రమేనని, అయితే తన హయాంలో జట్టు సాధించిన విజయాలను కూడా మరిచిపోకూడదని స్పష్టం చేశారు. గువాహటిలో జరిగిన రెండో టెస్టులో 408 పరుగుల భారీ తేడాతో ఓడిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు.

ఇంగ్లండ్ పర్యటనలో, అలాగే ఛాంపియన్స్ ట్రోఫీలో జట్టు సాధించిన ఫలితాలను ప్రజలు గుర్తుంచుకోవాలన్నారు. సిరీస్‌లో ఓటమికి బాధ్యత అందరిదేనని, అయితే మొదటి నింద తన మీదే వస్తుందని చెప్పారు. బ్యాటింగ్‌లో 95 పరుగులకు ఒక వికెట్ ఉన్న దశ నుంచి 122 పరుగులకే ఏడు వికెట్లు పడిపోవడం బాధాకరమని పేర్కొన్నారు. అయినా ఒక్క ఆటగాడిపై మాత్రమే నింద వేయడం న్యాయం కాదన్నారు. ఆ సమయంలో ఆ షాట్ ఆడాల్సిందా కాదా అనే చర్చలు అవసరం లేదని, తనవైపు నుంచి ఎవరినీ నిందించే ఉద్దేశం లేదన్నారు.

తన నాయకత్వంలో భారత్ ఇప్పటివరకు 18 టెస్టులు ఆడిందని, అందులో 10 మ్యాచ్‌ల్లో ఓటమిని ఎదుర్కొందని గంభీర్ గుర్తు చేశారు. న్యూజిలాండ్, దక్షిణాఫ్రికాతో జరిగిన సిరీస్‌లలో వైట్‌వాష్ అవ్వడం బాధకరమే అయినా, దీని నుంచి పాఠాలు నేర్చుకుని ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. టెస్టు క్రికెట్‌లో గెలవాలంటే కేవలం ప్రతిభ మాత్రమే కాకుండా గట్టి మానసిక బలం, సహనం అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. తక్కువ నైపుణ్యంతో అయినా సరే, ఎక్కువ మానసిక స్థైర్యం ఉన్న ఆటగాళ్లు జట్టుకు అవసరమని, అలాంటి ఆటగాళ్లతోనే టెస్టుల్లో స్థిరమైన విజయాలు సాధ్యమవుతాయని గంభీర్ పేర్కొన్నారు. ప్రతికూల పరిస్థితుల్లోనూ జట్టు వెనక్కి తగ్గకుండా ధైర్యంగా ముందుకు వెళ్లాలని తన లక్ష్యమని వెల్లడించారు.

Printed,edited,published and owned by Nagaruru Raghavendra, Printed At : Global Printers, D.No 10 MIE Industrial Estate, Kallur, Kurnool. AP.
Published From H.NO.45/139, Narasimha Reddy Nagar, Kurnool-518004.A.P. Mobile Number : 9160686078. RNI NO. AP TEL/2007/74310.